నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో కావలి లక్ష్మమ్మ(50) అక స్మాత్తుగా మరణించారు. లక్ష్మమ్మ (50) మృతికి బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభి మన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి,శ్రీను, కావాలిరాజు, నరసింహులు, యాదయ్య, హమీద్, గోపాల్, శ్రీను, మల్లేష్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభం

నవతెలంగాణ - బాలానగర్



రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఉన క్రితుంగా రెస్టారెంట్ ను ఆదివారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి తదితరులు ఉన్నారు. రాయలసీమ జిల్లా కర్నూలుకు చెందిన నరేందర్ రెడ్డి జాతీయ రహదారిపై ఉన్న హోటలను ప్రయాణికుల సౌకర్యార్థం తినుబండారాలు సౌకర్యాలను అందించేందుకు పలువురికి అవసరమైన తినుబండారాలను అందించేందుకే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున దొరికే తినుబండారాల సహితం ఇక్కడ కూడా దొరుకుతాయని ఆయన అన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ- బాలానగర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేయాల్సిందిగా మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో 78,79,80,81 బూత్‌లను పరిశీలించారు. అనంతరం ప్రతి పోలింగ్ బూత్‌వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఆయన వెంట మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి .రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఉన్నారు.

రాంచందర్ నాయక్ ఎంపిక పై ఎమ్మెల్యే హర్షం



మహబూబ్ నగర్ : ఆదివాసి కాంగ్రెస్‌కు జిల్లా కోఆర్డీనేటర్ గా రామ చంద్రనాయక్ ఎంపిక పట్ల ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జె రాంచం దర్ నాయక్‌ను ఘనంగా సన్మానించి ఆయన మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ గా ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. రాంచందర్ నాయక్ ను కో ఆర్డినేటర్ గా ఎంపిక చేసిన ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ చైర్మన్ లింగం నాయక్, కిషన్ నాయక్, కృష్ణయ్య యాదవ్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న సమ్మె

మహబూబ్ నగర్ : ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమ్మె లో సీఐటీయూ ఐఎన్‌టియూసీ, ఏఐటియూసీ, ఐఎఫ్‌టీయూ ,టిఎన్‌టి యూసీ ,బీఆర్‌టీయూ, తదితర కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు మరియు రైతు కూలి సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నయని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపైన ఈ సమ్మె జరగ బోతుందన్నారు. పదేండ్ల కాలంలో మోడీ వ్యవహరిస్తున్న విధానాల వల్ల నిరు ద్యోగం పెరగడం. దేశ సంపద కొందరు చేతుల్లోకి వెళ్లడం, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యపరచడం, కార్మికుల నిజ వేతనాలు 20శాతం పడిపోయిందన్నారు. సంపద అంబానీ,ఆదని లాంటి వాళ్ళ చేతుల్లోకి కేంద్రీ కృతం అవుతు ంద"న్నారు.కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు అమలు పరచా లన్నారు .రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించాలని ,నల్లచట్టాలు రద్దు చేయా లన్నారు.అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ప్రాణాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పరిచే విధానాలు మానుకోవాలని. మోడీని గద్దె దింపకపోతే దేశానికి ప్రత్యామ్నాయం లేద న్నారు. ఉపాధ్యాయులు, రైతు, కూలీలు, మొత్తం ప్రజానీకమంతా ఏకమై ఫిబ్ర వరి 16న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు

'గురుకులాలన్నీ ఒకే గొడుగు క్రిందికి తీసుకురావాలి'



మహబూబ్ నగర్ : గురుకులాలను ఒకే గొడుగు కిందికి తీసుకు రావాలని తెలంగాణ అల్ప సంఖ్యాక వర్గాల గురుకులాల సంస్థ వింగ్ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనుబంధం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రాంబాబు, ఎం. మహేష్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ మైనార్టీ గురుకుల ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల సమావేశం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ట్రైమీస్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ జావీద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ట్రైమీస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పేద వర్గాలు చదుకునే అన్ని రకాల మేనేజ్మెంట్ గురుకులాల్లో సమస్యలు ఒకే రకంగా ఉన్నాయని అందుకే అన్ని గురుకులాలను ఒకే గొడుగు క్రిందికి తీసుకువచ్చి ఒకే డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె. రవికుమార్,,ఎస్. రవిప్రసాద్ గౌడ్ లు మాట్లాడుతూ గురుకులాల్లో సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం భరోసాను ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులకు పనివత్తిడి తగ్గించి విద్యార్థులు మానసికంగా ధ్రుడంగా ఉండేటట్లు ప్రతి పాఠశాల లో ఒక సైకియార్టిస్ట్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటేష్, ట్రైమీస్ టీఎస్ యూటీఎఫ్ వింగ్ రాష్ట్ర కోశాధికారి నర్సింహా, ట్రైమీస్ రాష్ట్ర నాయకులు కె. శైలజ, బి. లింగస్వామి,శ్రీధర్,సుమిత్ర, పద్మ ఎన్. శంకర్, రాజేష్ యాదవ్, ఫరూక్ అలీ, బాల శంకర్, రమేష్, జ్యోతి, నవీన్ కుమార్, చంద్రకళ, పార్వతి, బిల్కిస్ ఫాతిమా, టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎస్. కిష్టయ్య, బీసీ గురుకులాల పాఠశాల రాష్ట్ర అధ్యక్షులు సృజన తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గా జవెద్, ఉపాధ్యక్షులుగా పద్మ,ఎన్ శంకర్,రాజేష్ యాదవ్,కోశాధికారి గా సుమిత్ర, కార్యదర్శులుగా ఫరూక్ అలీ, శేఖర్, బాలశంకర్, రమేష్, నాగవేణి, జ్యోతి, నవీన్ కుమార్, చంద్రకళ, పార్వతి, బిల్కిస్ ఫాతిమా తో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు..

డాక్టర్ మల్లురవికి ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా నియామకమైన డాక్టర్ మల్లు రవిని జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లురవి కి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేశారు. ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నేతగా పేరొందిన మల్లు రవికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా నియామకం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పదవులు పొందాలని తెలిపారు.

కారిడార్‌పై ఆశలు

- పరిశ్రమల ఏర్పాటుకు పుష్కలమైన వనరులు
- పరిశ్రమల ఏర్పాటుపై నూతన ప్రభుత్వ నిర్ణయం
- ఉపాధి అవకాశాలు వస్తాయని ఎదురుచూపు
- కొత్తూరు నుంచి అలంపూర్ వరకు జాతీయ రహదారి
- సమీపంలోనే అంతర్జాతీయ విమానాశ్రయం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గత పాలకులు పరిశ్రమల ఏర్పాటుపై శీత కన్ను ప్రదర్శించారు. ఏ ఒక పరిశ్రమ ఏర్పాటు చేయకపోగా అనేక పరిశ్రమలను మూత పడేలా చర్యలు తీసుకున్నారు. పరిశ్రమలకు రాయితీలు ఇవ్వలేదు. దీంతో దళితులు, బీసీలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రాలేదు.ఉమ్మడి జిల్లాలో కొత్తూరు, బాలనగర్, జడ్చర్ల, అడ్డాకుల, కొత్తకోట, పెబ్బేరు, అలంపూర్‌లో 175 బారీ, 450 చిన్న పరిశ్రమలున్నాయి. ఇందులో 56 వేలకు పైగా కార్మికులు పని చేస్తున్నారు.గత పదేళ్ల కాలంలో 100కు పైగా పరిశ్రమలు మూత పడ్డాయి. పాలెం, జడ్చర్ల పరిధిలో పరిశ్రమల కారిడార్ కోసం భూమిని సేకరించారు. అయినా పరిశ్రమలను ఏర్పాటు చేయలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ పాలనలోనైనా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పలు పార్టీలు కార్మిక సంఘాల నాయకులు కోరు తున్నాయి. ఉపాధి అవకాశాల రూపకల్పనతో పాటు డీఎస్సీ ద్వారా ఉపా ధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలున్నాయి. ముఖ్యంగా కాగితం పరిశ్రమకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో నల్లమల అటవీ ప్రాంతం ఉంది. విస్తారమైన కలప లభిస్తోంది. కలపను ఉపయోగించుకొని కాగితపు పరిశ్రమను ఏర్పాటు చేయవచ్చు. ఇంకా కొల్లాపూర్ ప్రాంతంలో నాపరాతి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. వీటి ద్వారా సిమెంటు పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు. ముఖ్యంగా నల్లమలలో బీడీ, ఔషద గుణాలు కల్గిన మొక్కలు ఉన్నాయి. వీటి ద్వారా బీడీ పరిశ్రమలు, ఆయుర్వేద మందుల కంపెనీని ఏర్పాటు చేయవచ్చు ఇంకా నారాయపేట,గద్వాలలో పట్టు చేనేత కారులు అధికంగా ఉన్నారు. వీటికి అనుబందమైన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే... వేలాది మందికి ఉపాది లబిస్తోంది. పత్తి ద్వార కాటన్, నూనె దాగుబడుల ద్వారా అయిల్ మిల్లులు ఏర్పాటు చేయవచ్చు.

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఒక వైపు పాలమూరుకు సమీపంలో శంషాబాద్ దగ్గర అంతర్జాతీయ విమానాశ్రయం. మరోవైపు హైదరాబాద్ నుంచి కర్నాటకకు రైల్వే లైను ఉంది.190 కిలోమీటర్ల పోడవునా ఐదు జిల్లాలో కృష్ణ, తుంగబద్ర, బీమా నదులున్నాయి. ముఖ్యంగా కొత్తూరు నుంచి అలంపూర్ వరకు జాతీయ రహదారి ఉంది. ఇంకా మానవ వనరులు, ముడిసరకు విస్తారంగా లభిస్తోంది. గత పాలకులు వీటిని ఉపయోగించి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఒక పరిశ్రమనైనా ఏర్పాటు చేయకపోగా ఉన్న పరిశ్రమలను మూసివేసేలా పాలకులు నిర్ణయాలు చేశారు.తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక రంగంపై దృష్టి సారించాలని పలు పార్టీలు కార్మిక సంఘాలు కోరుతున్నారు.

పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలి

మహబూబ్‌నగర్ జిల్లాలో పరిశ్ర మల కోసం అనేక అవకా శాలు న్నాయి. వీటిని ఉపయోగించుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు. విమానాశ్రయంతో పాటు రైల్వే లైను ఉంది. నది సమీప ప్రాంతమయిన జిల్లలో మానవ వనరులు పరిశ్ర మ లకు అవసరమైన ముడిసరకు ఇక్కడ లభిస్తోంది. నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం పరిశ్రమలపై దృష్టి పెట్టాలి.

ఎన్. కురుమూర్తి,
సీఐటీయూ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

పాలమూరు సరస్వతి పుత్రుల నిలయం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు సరస్వతి పుత్రుల నిలయమని , మనకు ఉన్న ఏకైక ఆస్తి చదువుల తల్లి సరస్వతి మాత్రమే అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ భవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.మహబూబ్ నగర్ కు ఉన్న వనరులు చాలా తక్కువని, మన జిల్లా కు పేరు ప్రఖ్యాతులు తెచ్చింది కూడా ఉన్నత చదువులు చదివిన వారేనని గుర్తుచేశారు.అలాంటి మహనీయులను స్ఫూర్తి గా తీసుకుని ఆర్య వైశ్యులు పేద విద్యా ర్థులకు అండగా నిలిచి వారి చదువుకు తోడ్పాటు అందించేందుకు వడ్డీలేని రుణాలను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులను అభినందించారు. సమాజం ఏమి చేసిందని అడగకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ ఆదర్శవంతంగా వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిలవడం ఆనందదాయకమన్నారు. నా ఆశయం మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చడమే అని ఆయన స్పష్టం చేశారు. మంచి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇంకా అవసరమైన రెండు డిగ్రీ కళాశాలలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలి అని నా సంకల్పం అని ఆయన చెప్పారు.మానవ సేవే మాధవ సేవ అని, విద్యా దానాన్ని మించిన పుణ్య కార్యం ఏది లేదని , నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందుబాటులో తెస్తే వారు వారి కాళ్లపై నిలబడి సమాజ నిర్మాణం లో తమ వంతు పాత్రను పోషిస్తారని ఆయన తెలిపారు. వడ్డీ లేని రుణాలు పొందు తున్న విద్యార్థులు ఆర్థిక సహాయం అంది స్తున్న ట్రస్ట్ సభ్యుల ఉద్దేశం గ్రహించి, భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించి అందరికీ పేరు తేవాలని ఆయన సూచించారు. అంతే కాకుండా చేసిన మేలు మరువరాదు అని ఆయన చెప్పారు. అనంతరం 30 మంది పేద విద్యార్థులకు చెక్కు ల పంపిణీ చేశారు. అనంతరం శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మురళి, పుల్లా కృష్ణయ్య, కలకొండ సూర్యనారాయణ, కొండ చక్రధర్ గుప్తా,బాలాజీరాంమోహన్, గుండా వెంకటేష్, జున్ను రమేష్, కండె కుమారస్వామి, మిర్యాల వేణుగోపాల్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పిలిస్తే పలికే నేత 'మల్లురవి '

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్యేలు హర్షం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



పిలిస్తే పలికే నేతగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రజల హృద యాల్లో సుస్థిర స్థానం సంపాదించారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం డాక్టర్ మల్లు రవికి దక్కిన గౌరవం పట్ల వారు స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ మల్లు రవికి సరైన గౌరవాన్ని ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించడం సంతోషమని అన్నారు. మల్లు రవి రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని అదేవిధంగా ప్రజాసేవలో నిత్యం తరించాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లురవి 13 వ లోక్ సభలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ పార్లమెంటు సభ్యుడుగా పదవి నిర్వహించిన అనుభవం ఉందని పేర్కొన్నారు.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ కన్వీనర్‌గా కాంగ్రెస్ పార్టీ నియమించిందని ఆయనను ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమించడం శుభ సూచకమని పేర్కొన్నారు. మల్లురవి కాంగ్రెస్ పార్టీతో ఒక విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారనీ అతను 1991-96, 10వ లోకసభకు ఎన్నికయ్యారనీ 1998 12వ లోకసభకు నాగర్‌కర్నూల్ లోకసభ నియోజకవర్గం ఎంపీగా ఎన్నికయ్యారు. 2008 ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి ఎం.చంద్రశేఖర్ పై 2,106 ఓట్ల తేడాతో విజయం సాధించారని రాజకీయంగా ఎంతో పరిణమితి సాధించిన గొప్ప నాయకుడు మల్లు రవి అని పేర్కొన్నారు. ఆయనకు ప్రత్యేక ప్రతినిధి హెూదాను కల్పించడం పట్ల సంతోషాన్ని ప్రకటించారు.

ఘనంగా లెనిన్ వర్ధంతి

- ఎర్రజెండా ముద్దుబిడ్డ జోహార్
- ప్రపంచ దుఃఖానికి విరుగుడు సోషలిజమే
- లెనిన్ శతవర్ధంతి సభలో వక్తల ఉద్ఘాటన



మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం కమ్యూనిస్టు మహా ఉపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, కిల్లె గోపాల్ మాట్లాడుతూ లెనిన్ ప్రపంచ చరిత్రను మలుపు తిప్పాడన్నారు. ఆ రోజుల్లోనే, పత్రిక రంగాన్ని నెలకొల్పి ప్రజలను చైతన్యవంతం చేశాడన్నారు. కష్టజీవుల రాజ్యాన్ని తొలిసారిగా నిర్మించిన కార్మిక వర్గ మహా నాయకుడు లెనిన్‌లని కొనియాడారు. లెనిన్ ఆలోచనల ప్రకారంగా అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మిక వర్గానికి పార్టీ తప్ప మరొక ఆయుధం లేదన్నారు. విప్లవ బాటకు అనుగుణమైన పార్టీ నిర్మాణం రూపొందించి స్థిరపరచటానికి 1990- 96 మధ్య కాలంలో లేని రాష్ట్రాలతో పోర్షన్ డెమోక్రటిక్ లేబర్ పార్టీలో అంతర్గత పోరాటం చేశారని తెలిపారు. అదేవిధంగా విప్లవ పోరాటంలో సోషల్ డెమోక్రటిక్ చైతన్యంతో కూడిన కార్మికులను అనేక మందిని తయారు చేశారన్నారు. టెక్నాలజీ లేని ఆ రోజుల్లో రవాణా సౌకర్యాలు లేని ఆ సందర్భాల్లో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం సుదీర్ఘమైన పోరాటం చేశాడన్నారు. జైలు జీవితాన్ని కూడా గడిపాడన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ప్రజలలోకి వివరించగలగాలన్నారు. ఆనాడు లేని నువ్వు మార్క్స్, ఎంగేజ్ లాంటి వాళ్ళ చరిత్రను పాఠ్యపుస్తకాలలో లేకున్నా చెప్పడానికి ఇబ్బందులు కలిగి ఉండే అన్నారు. నేడు ఆ మహా ఉపాధ్యాయుల గురించి పాఠ్యపుస్త కాలంలో సిలబస్ లు పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి రాజ్ కుమార్, నాయకులు ప్రశాంత్, భరత్, ఆటో ఖాదర్, మాణిక్య రాజు, ఈశ్వర్, సురేష్, విజయవర్ధన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ప్రపంచంలో దుఃఖానికి విరుగుడు సోషలిజమే అని పలు సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య టిఎఫ్‌టీయూ కార్యాలయంలో తెలంగాణ చౌరస్తాలో లెనిన్ శత వర్ధంతి సభ విజయ్ కుమార్ టిఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో లెనిన్ శతజయంతి సభ నిర్వహించారు. శత వర్ధంతి సభలో వక్తలు మాట్లాడుతూ లెనిన్ ప్రపంచ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడని కొనియాడారు. శ్రామిక ప్రజల విముక్తి సిద్ధాంతమైన మార్క్సిజాన్ని మహోన్నతంగా నిలిపిన ఆదర్శప్రాయుడని వారు పేర్కొన్నారు. పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశయే సామ్రాజ్యవాదం అని ఆయన ప్రపంచ ప్రజల ముందు తేటతెల్లము చేశారన్నారు. కార్మిక వర్గం బలప్రయోగం ద్వారానే తమని తాము ముక్తి చేసుకుంటారని, తద్వారా ప్రపంచాన్ని విముక్తి చేస్తారని లెనిన్ స్పష్టం చేశారన్నారు. లేనినిజం ప్రపంచ దోపిడీదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిందని వారు తెలిపారు. దోపిడి ఉన్నంత వరకు లెనిన్ సజీవంగా ఉంటాడని వారు కొనియాడారు. ప్రపంచ సామ్రాజ్య వాదులు, దోపిడి దారులు లేని నిజం పై ముక్కుమ్మడి దాడి చేశారని, వీరికి తోడుగా స్వపక్షంలోని రీజనిస్టులు కూడా లేని నిజాన్ని నీరు గార్చారని వారు ఆవేదన వెలిబుచ్చారు. లేనినిజం స్ఫూర్తితో ప్రపంచంలోని మూడవ వంతు భాగం సోషలిజాన్ని సాధించిందని వారు తెలిపారు వీరి పరిపాలనలో ప్రపంచం దుఃఖ భరితమైందని తెలిపారు. ప్రపంచ దుఃఖానికి విరుగుడు సోషలిజంలోనే ఉందని ఇవ్వాల ప్రపంచం గ్రహిస్తుందన్నారు. ఈ చారిత్రాక పరిణామ క్రమంలో పీడిత ప్రజల పక్షం వైపు, కార్మికుల పక్షం వైపు నిలబడడమే లెనిన్ కు నిజమైన నివాళులర్పించినట్లని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ఖలీల్, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు నర్సప్ప, టీపీఎఫ్ నాయకులు బుచ్చారెడ్డి, బీఆర్‌ఏ సంఘం రాష్ట్ర నాయకులు ఎన్. గోవిందు, విజయ భాస్కర్ జయపాల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో..



జడ్చర్ల్‌లో..

జడ్చర్ల: సీఐటీయూ ఆధ్వర్యంలో వ్లాదిమిర్ లెనిన్100వ వర్ధంతి. కార్మిక కర్షక మైత్రి నిర్మాత వ్లాదిమిర్ లెనిన్100వ వర్ధంతిని జడ్చర్ల సిఐటియు ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయం దగ్గర పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య మాట్లాడుతూ నిజమైన ప్రజాస్వామ్యం అంటే అత్యంత చీకటి భాగంలో జీవిస్తున్న ప్రజలకు వెలుగులు నింపడం, ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోస పోతూనే ఉంటారని తెలిపారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ, నయా ఉదార వాదం యొక్క కొత్త యుగంలో నయాపాపిస్ట్, యుద్ధోన్మాద,మతతత్వ మరియు జాత్యాహంకర ,ధోరణులు వికృతంగా తలలు ఎత్తుతున్నాయి. ఈ మధ్యకాలంలో 2018 నుంచి 2023 దాకా సీఐటీయూ దేశవ్యాప్త పోరాటాల ద్వారా ఈ దశలో చైతన్యంతో కూడిన కృషి చేసిందన్నారు. దుర్మార్గమైన మూడు వ్యవ సాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు దేశవ్యాప్తంగా జరిగిన పోరాటంలో ఈ మైత్రిని సాధించడం గొప్ప విశేషమన్నారు. కార్మిక వర్గ పోరాటాల విప్లవ లక్ష్యం కోట్లాది రైతంగంలో విప్లవ చైతన్యాన్ని రేకెత్తించకుండా సాధ్యం కాదని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు భాగీ కృష్ణయ్య,ఇర్ఫాన్ బొందయ్య, సత్యం ,రాజు, శ్రీనివాస్, నజీర్, మల్లేష్ , పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



ఉండవల్లి : కనుకుంట్ల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ యుడు సూచించారు. ఆదివారం మనపాడు మండలంలోని కనుకుంట్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ స్వచ్ఛందంగా ప్రైవేటు హాస్పిటల్ యజమానులు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్సలు పరీక్షలు మందులు ఉచితంగా అందించేందుకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ అవకాశాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మానవపాడు మండ లంలోని కనుకుంట్ల గ్రామంలో లక్ష్మీ కేశవరెడ్డి మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరయ్యారు. అనంతరం పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు.

ప్రశాంతప్రాంతంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి

- అఖిలపక్ష నాయకులు

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో ఏర్పాటు చేయనున్న గ్రంథాలయాన్ని బస్టాండ్‌లో కాదు ప్రశాంతమైన వాతావరణంలో ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఆదివారం కోటకొండ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో వారు తీర్మానించారు. సర్పంచ్, పంచాయితీ సభ్యులకు గ్రామ రాజకీయ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏక పక్షంగా అనాలోచిత నిర్ణయం చేశారన్నారు. గ్రామ పంచాయితీ భవనం ముందు భాగానా ఉన్నా భవనంలో గ్రంథాలయం ఏర్పాటుకు అవకాశం ఉన్నప్పటికి బస్సులు, ఆటోల శబ్దాల మధ్య బస్టాండ్‌లో గ్రంథాలయ ఏర్పాటుకు ప్రయత్నించడం సరైంది కాదని సర్పంచ్ విజయలక్ష్మికి అఖిలపక్షం నాయకులు వినతిపత్రం అందజేశారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేయాదల్చిన గ్రంథాలయం ఏర్పాటును నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు వెంకట్రాములు గౌడ్, వేపూరి రాములు, మల్లేష్, ఎం.రాములు బీజేపీ నాయకులు కెంచె శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, మోని సీపీఎం నాయకులు బాల్‌రామ్, దస్తప్ప,బాలప్ప, బాలకృష్ణ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు , ప్రభంజన్ పాల్గొన్నారు.



విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలి

- జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి నరేందర్
- విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్

వనపర్తి : విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగాలని జన విజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డిఎస్ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై "శాస్త్రీయ ఆలోచనలు" అనే అంశంపై బోధించారు. ఈ సందర్భంగా వారు మా ట్లా డుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవడం ద్వారా మూఢనమ్మకాలను పారద్రోల వచ్చన్నారు. సమాజంలో జరుగుతున్న అశాస్త్రీయ భావజాలం మూఢనమ్మకాలపై విద్యార్థులు చైతన్యం కావాలని, రాజ్యం నుంచి మతాన్ని వేరు చేయడమే లౌకికవాదమని నేటి పాలకులు లౌకిక స్ఫూర్తికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని అందులో భాగంగానే డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలలో తొలగించారని విమర్శించారు. అదే విధంగా కార్యకర్తలను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను అవలంబి స్తున్నాయని, ఉన్నోడికి ఒక విద్య లేనోడికి ఒక విద్య ఈ పాలక ప్రభుత్వాలు అందిస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. విద్య విద్యార్థులను దూరం చేసే కుట్రలో భాగంగా నూతన విద్యా విధానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, నాయకులు మల్లేష్, వీర, ప్రసాద్, నందు, రాహుల్, స్వప్న, శ్రీలత, ఉష, సురేఖ పాల్గొన్నారు.

జీ.పీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు



మదనాపురం : గ్రామ పంచాయితీ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు,ఉపాధ్యక్షులు నిక్సన్ అన్నారు. ఆదివారం మదనపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్రప్రభుత్వం పర్మినెంట్ చేసి, చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఇంట్లోని వారికి ఉద్యోగం కల్పించి పక్కా గృహం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవలనే రామన్నాడు, కొత్తపల్లి, కొన్నూరు తండా, మదనపురం గ్రామాల్లో పనిచేస్తున్న కార్మికులు డ్యూటీలో ఉంటూ ప్రమాదంలో మరణించారని, ప్రభుత్వం ద్వారా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలను నెలకు రూ.26,000 చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వెంకట్ రా ములు, రాజు,మధు,చెన్నయ్య, అంజన్న, శ్రీనివాసులు, చంద్రయ్య, వెంకటేష్,నాగన్న,రమేష్,చెన్నయ్య, తిరుపతయ్య, అంజన్న ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే పార్టీ బలోపేతం

- సీపీఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాములు



ఆత్మకూరు : గ్రామాల్లో స్థానిక సమస్యలపై పోరాటాల ద్వారా జిల్లాలో సీపీఐని బలోపేతం చేయాలని జిల్లా కార్యదర్శి కే విజయరాములు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో అమరచింత, ఆత్మకూరు మండల కమిటీల సమావేశం మల్లేష్ లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమస్యలపై పోరాడాలన్నారు. ప్రజలను వారి సమస్యలపై పోరాటాలకు సిద్ధం చేయాలని, ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపాలన్నారు. తద్వారా పార్టీ వైపు ఆకర్షితులను చేయాలన్నారు. మూలమల్ల, కొంకలోని పల్లిలో నియోజక వర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. పార్టీ సభ్యత్వాన్ని చేపట్టాలని, పెంచాలని కోరారు. కార్యక్రమంలో అమరచింత మం డల కార్యదర్శి అబ్రహం, ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్, అమర చింత పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎర్రన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీతమ్మ సీఎస్ శెట్టి, భరత్, కురుమన్న, లింగన్న, మల్లేష్, అంజిపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌మేళాకు విద్యార్థిని ఎంపిక

క్రిష్ణా : నారాయణపేట జిల్లా కృష్ణా మండలం శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ మేళకు ఎంపికైంది. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ మేళా 2023-24 లో నారాయణపేట జిల్లా జూనియర్ విభాగం నుంచి శ్రీ జ్ఞాన సంగమ పాఠశాల విద్యార్థిని భానుప్రియ పర్యావరణ జీవన విధానం అనే అంశంపై హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్ అనే శీర్షిక పై సైన్స్ మేళాలో ఆన్లైన్ ద్వారా పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయి సైన్స్ మేళాకు ఎంపికైంది. ఈ సందర్భంగా భానుప్రియను ఆదివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్య సంస్థ చైర్మన్ శివరాజ్ పాటిల్ అభినందించి, రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటి జాతీయ స్థాయికి ఎంపికకావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల ప్రజలు విద్యార్థినినీ అభినందించారు.



సమాజంలో వైరుధ్యాలను అధ్యయనం చేద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్
- ఘనంగా లెనిన్ 100 వ శత వర్ధంతి వేడుకలు

వనపర్తి : సమాజంలో నెలకొన్న వివిధ రకాల వైరుధ్యాలను ప్రతి ఒక్కరం అధ్యయనం చేద్దామని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లెనిన్ 100 వ శత జయంతి వేడుకల సందర్భంగా స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో లెనిన్ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. కామ్రేడ్ వి. ఐ లెనిన్ శత వర్ధంతి సభ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో డీ.కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో లెనిన్ చిత్ర పటానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, సీపీఎం జల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ప్రతి కమ్యూనిస్టు మార్క్సిస్టు అధ్యయనం చేయాలన్నారు. ప్రపంచంలో ప్రధానంగా నాలుగు వైరుధ్యాలు పని చేస్తున్నాయి. సామ్రాజ్యవాదులకు, వారిమధ్య ప్రపంచాన్ని పంచుకొ వటానికి (దోచుకోవడానికి) అంటే సామ్రాజ్యవాద పెట్టుబడి దారీ దేశాల మధ్య(అభివృద్ధి చెందిన) వారి దేశాల్లో సరుకులను అమ్ముకోవటానికి పెట్టుబడులు విదేశాల్లో పెట్టటానికి దోహదపడే విధానంపై అధ్యయనం చేయాలన్నారు. ఇది రెండు ప్రపంచ యుద్ధాలకు దారి తీసిందని తెలిపారు. ఈ యుద్ధాల్లో రెండు పక్కలా చనిపోయేది సైన్యంలో చేరిన కార్మిక రైతు నిరుద్యోగ బిడ్డలేనన్నారు. లెనిన్ దీనినే పెట్టుబడి దారి విధానం అత్యున్నత దశ సామ్రాజ్య వాదం అన్నాడన్నారు. సామ్రాజ్య వాద గొలుసులో బలహీనమై ఆ లింకును తెగ్గొట్టాలన్నారు. (అది జార్ రష్యా) సామ్రాజ్య వాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చలని సూచించాడన్నారు. లెనిన్ సరిగ్గా అంచనా వేయడం వల్ల రష్యా విముక్తి అయ్యిందన్నారు. సామ్రాజ్య వాద గొలుసు తెగడం తో అప్పటి వరకు లేని కొత్త వైరుధ్యం ప్రపంచంలో ప్రవేశించిందన్నారు. అదే సామ్రాజ్యవాదానికి సోషలిజానికి మధ్య వైరుధ్యం అన్నారు. ఇదే నేటికి ప్రపంచంలో ప్రధాన వైరుధ్యం గా ఉందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో సామ్రాజ్య వాద దేశాల మధ్య వైరుధ్యం మళ్ళీ ప్రధానంగా తలెత్తిందన్నారు. స్టాలిన్ దీనిని సరిగ్గా అంచనా వేశారని తెలిపారు. హిట్లర్ అంతిమ లక్ష్యం సోవియట్ యూనియన్ ని దెబ్బతీయటమేనని సరిగ్గా చెప్పారన్నారు. ఆ తర్వాత అనతి కాలంలోనే ఫాసిజం, సోవియట్ యూనియన్ మీద దాడికి దిగిందన్నారు. దీనికి సర్వ సన్నదంగా ఉన్న స్టాలిన్ ప్రపంచ కార్మిక వర్గం ధీటుగా తిప్పికొట్టిందన్నారు. తూర్పు యూరప్ దేశాలన్నీ తూర్పు జర్మనీ వరకు విముక్తి చెందాయన్నారు (సోషలిస్టు దేశాలుగా మారాయి). వెను వెంటనే సామ్రాజ్యవాదానికి వలస దేశాలకు (తృతీయ ప్రపంచ దేశాలకు) వైరుధ్యం బద్దలయిందన్నారు. ప్రధాన వైరుధ్యంగా ముందుకు వచ్చిందన్నారు. దరిదాపు 100 దేశాలు స్వతంత్యం పొందాయన్నారు. దీన్ని ముందుగానే లెనిన్ ఊహించి, ఈ దేశాల్లో కార్మిక వర్గం కమ్యూనిస్టు పార్టీలు ఎలాంటి ఎత్తుగడలు వేయాలో తెలిపి వున్నారన్నారు. దీనిలో



భాగంగానే చైనాలో జపాన్ సామ్రాజ్యవాదానికి చైనా ప్రజలకు మధ్య వైరుధ్యం బద్ద లైందన్నారు. ఈ కాలంలోనే చైనా లోనూ, భారత దేశంలోనూ ఫ్యూడల్ (జమీందారీ, భూస్వామ్య)వ్యవస్థకు అశేష గ్రామీణ పేదలకు రైతులకు మధ్య వైరుధ్యం బద్ధలై ముందుకు వచ్చిందన్నారు. దీనిని జనతా ప్రజాతంత్ర విప్లవం ద్వారా చైనా పరిష్కరించుకున్నదని చెప్పారు. భారత దేశంలో ఇంకా పరిష్కరించలేదన్నారు. అదే సమయంలో కార్మిక వర్గానికి పెట్టుబడి దారి వర్గానికి వైరుధ్యం బద్దలైందన్నారు. ఇప్పుడున్న ప్రపంచంలో అమెరికన్ సామ్రాజ్యవాదం నాయకత్వంలోని ఏక ధ్రువ ప్రపంచం బీటలు వారే స్థితిలో మళ్లీ ప్రపంచంలోని అన్ని వైరుధ్యాలు తీవ్రమౌ తున్నాయన్నారు చైనా రష్యా ఉమ్మడిగా వక ప్రకటన చేస్తూ ఇక ఏక ధ్రువ పెత్తనం చెల్లదని, బహుళ ధ్రువ ప్రపంచం వైపుగా సాగిపోవాల్సిందేనని ప్రకటించాయని గుర్తు చేశారు. ఇప్పుడు మన దేశం..అలీన విదేశాంగ విధానానికి తిలోదకాలు ఇచ్చి అమెరికన్ జూనియర్ భాగస్వామిగా మారిందన్నారు. దీనితో ప్రపంచంలోని అన్ని వైరుధ్యాలకు మన దేశం కేంద్ర స్థానం అవుతుందన్నారు. వీటిని జాగ్రత్తగా అధ్యయనం చెయ్యాలన్నారు. సరైన అంచనా వెయ్యాలన్నారు. స భలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, ఏ.లక్ష్మి, పట్టణ నాయకులు జి.మదన్, గట్టయ్య, బీసన్న, పరమేశ్వరాచారి, ఎన్. రాములు, సాయి లీల, మద్దిలేటి, రమేష్ పాల్గొన్నారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- లెనిన్ శత వర్ధంతి సభలో వక్తలు

ఆత్మకూరు : లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం భిగించాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి ఈ సందర్భంగా అమరచింతలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్, మండల కార్యదర్శి జీఎస్ గోపి , వెంకటేశ్, అజయ్, ఆర్ ఎన్ రమేష్‌లు మాట్లాడుతూ లెనిన్ 22/04/1870. ఉల్యా నోవాస్క్. మాస్కో లో జన్మించా రని.21/ 1/1924. రష్యాలో చనిపోయారని అన్నారు. కారల్‌మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంథంను అన్ని భాషల్లోనూ ముద్రించి ఆ గ్రంథం ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా లెనిన్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. 1917లో రష్యా విప్లవం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, పెట్టుబడిదారుల కుయుక్తులకు అతి తక్కువ కాలంలోనే కమ్యూనిస్టుల రాజ్యాన్ని కూల్చి పెట్టుబడుదారుల అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల సాధనకు నిరంతరం పాటుపడ్డరని ఆయన సేవలను కొని యాడారు. లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం భిగిం చాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేక్కే విష్ణు.. రాఘవ, చందు, కాకి శ్రీనివాసులు, శారుక్, టీవీ రవి, విజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

మదనాపురం : సోషలిస్టు సమాజానికి రూపు రేఖలు దిద్దిన ప్రజా సిద్ధాంత రూప కర్త లెనిన్ అని సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్రాములు అన్నారు. ఆదివారం మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో లెనిన్ వర్ధంతి వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నివురు గప్పిన నిప్పులా ప్రజల గుండెల్లో ఉండిపోయిన ధైర్యాన్ని తట్టిలేపి విప్లవాన్ని నడిపించిన రూపకర్త లెనిన్ అన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చి విప్లవ విజయాన్నిసాధించింది లెనిన్ మాత్రమే నన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండ్ల రాజు, నిక్సన్, వెంకటేష్, వార్డ్ సభ్యులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో లెనిన్ వర్ధంతి వేడుకలను సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మహానేత లెనిన్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు, మురళి, మండల కమిటీ సభ్యులు సీహెచ్ వెంకటయ్య ఆశన్న, ఈశ్వర్, నాయకులు వెంకన్న గౌడ్, వెంకటేశ్వర గౌడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



వీపనగండ్లలో..

కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి

నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం.. కంట్రోల్ రూమ్ (నియంత్రణ గది)ను ఏర్పాటు చేశామని, వనపర్తి ప్రజలు కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజలకు సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ 7382605903 సెల్ నంబరు తో ఏర్పాటు చేశామన తెలిపారు. రైతులు , ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా కంట్రోల్ రూమ్ విద్యుత్తు డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో 7382614830 సెల్ నంబర్తో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్తు వినియోగ దారులు వారి సమస్యల పరిష్కారం కోసం, ఎక్కడైనా విద్యుత్తు ప్రమాదాల అత్యవసర సమయాలలో విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి కంట్రోల్ రూమ్ కు సమాచారము అందించాలన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్తు కంట్రోల్ రూమ్ కు సమస్యలను విద్యుత్తు లో అంతరాయాలను , అదేవిధంగా ఎలాంటి విద్యుత్తు ప్రమాదాలు వారి దృష్టికి వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇచ్చి త్వరగా పరిష్కారం కావడానికి సహకరించాలని వనపర్తి సూపరింటెండింగ్ ఇంజనీర్ పివి నాగేంద్ర కుమార్ , వనపర్తి డివిజనల్ ఇంజనీర్ నరేంద్ర కుమార్ ల పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

పుట్టుచీర వేడుకల్లో.. మాజీ ఎమ్మెల్యే



మదనాపురం : మండలంలోని దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట శేఖర్ సోదరుడు కానిస్టేబుల్ అశోక్ మహేశ్వరి ఇద్దరి కూతుర్ల పుట్టుచీర వేడుకలకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతదయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ నాయకులతో పలు విషయాలపై చర్చించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్‌గౌడ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజా మైనోద్దీన్, నాయకులు జగదాంబి రెడ్డి, డీలర్ లక్ష్మయ్య, సిద్ద మాసన్న,దర్గకాడి రాములు,నాగన్న, రవీందర్ రెడ్డి, చుక్క చిన్న మాసన్న,ఖాసిం, కరాటే శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వనపర్తి : ఇటీవల ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ వెళ్లి మృతి చెందిన గట్టు దినేష్ తల్లితండ్రులు గట్టు లావణ్య, వెం కన్న దంపతులను కుటుంబ సభ్యు లను మాజీ ఎమ్మెల్యే రావుల చంద్ర శేఖర్ రెడ్డి బుధవారం పరామ ర్శించి సంతాపం తెలిపారు. ఏకైక కుమారుణ్ణి కోల్పోవడం దురదృష్టకరం అని, ఆ లోటు పుడ్చలేనిది అని అన్నారు. మనో నిబ్బరంతో వుండాలని ఇంకా ఏమైనా అమెరికాలో ఫార్మాలిటీస్ ఉన్న తాను సహాయ పడతానని అన్నారు. అనంతరం పోల్ శెట్టి బ్రదర్స్ గారి అమ్మ సులోచనమ్మ మరణం పట్ల సంతాపం తెలిపి పరామర్శించారు. గంధం.బాలపీరు చెల్లెలు బాలకృష్ణమ్మ మృతి తనను బాధించిందని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ అబ్బాయి రేవంత్ గౌడ్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న రావుల వారిని పరామర్శించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పాకనాటి కృష్ణ, బీచుపల్లీ యాదవ్, నందిమల్ల రమేష్, ఎం.డి గౌస్, సయ్యద్ జెమీల్, ఫజల్, ఖాదర్, బాలు నాయుడు, గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఇందిరమ్మ ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు : జెడ్పీ చైర్మన్

వనపర్తి : ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా, వాటి నిషే ధానికి కృషి చేయాలని జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని కోరుతూ వనపర్తి పట్ట ణంలో ఆదివారం సంతను పురస్క రించుకొని హనుమాన్ టెక్డి లో ప్రేమ్ ట్రైలర్ మన్యం ఆధ్వర్యంలో ఉచితంగా 500లకు పైగా గన్ని బ్యాగులను లోకనాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైలర్ మన్యం, లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ దుకాణాదారులకు ఇప్పటికే కవర్లు అమ్మవద్దని, వాడవద్దని అవగాహన కల్పించామన్నారు. అయినా ప్రజలు ఇంకా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని, 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దన్నారు. కవర్లు అమ్మితే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జెడ్పీ చైర్మన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కదిరే రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సాయికృష్ణ భార్యకు చెక్కు అందజేత

నవ తెలంగాణ - వనపర్తి

భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో నాయకులను, కార్యకర్తలను ఆదివారం కలసి స్థానిక సమస్యలపై నిరంజన్ రెడ్డి ఆరా తీశారు. అనంతరం ఇటివల కడుకుంట్ల గ్రామానికి చెందిన చిలుక సాయికృష్ణ ప్రమాదానికి గురై మరణించాడు. పార్టీ తరుపున మంజూరైన రూ.2,00,000 లక్షల చెక్‌ను ఆయన సతీమణి చిలుక గీతకు నిరంజన్ రెడ్డి అందజేశారు. రాజీవ్‌చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన మధు మొబైల్ షాప్ ను మాజీమంత్రి ప్రారబించారు. అనంతరం మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్



కుమారుడు రేవంత్ గౌడ్ ప్రమాదానికి గురై చేయి విరిగి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పట్టణానికి చెందిన మొల్గారి బాలచంద్రుడు అనారోగ్యంతో మరణించారు. అతని పార్తీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వెంట చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, కోళ్ల. వెంకటేష్, జత్రు నాయక్, జేపీసీ మాజీ చైర్మెన్ వేణు గోపాల్, సర్పంచ్ హరిత బాలకృష్ణ, ఉంగ్లమ్ తిరుమల్, బండారు కృష్ణ, జి.శివన్న, వెంకట్ సాగర్, చిట్యాల రాము, జోహెబ్, విక్రమ్ గౌడ్, అక్కల జ్యోతి, గంగపురి విక్రమ్, నరేష్, మంద రాము, అనాపటి రాము ఉన్నారు.



మల్లురవిని సన్మానించిన టీపీసీసీ సభ్యులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం టీపీసీసీ సీనియర్ ఉపాఅధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా నియమించిన సందర్భంగా టీపీసీసీ చింతలపల్లి జగదీశ్వర రావు డాక్టర్ మల్లు రవినీ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి శలువాతో సన్మానించారు. డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీలో ఉంటూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కాంగ్రెస్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారిగా నియమించినందుకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్‌లో ఉండి పార్టీనీ నమ్ముకున్న వారికి కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అందుకు ఉదాహరణ నే డాక్టర్ మల్లురవిని ఆయన అన్నారు.

జానపద కళాకారులను ఆదరించాలి



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రం మార్కెట్ శివాలయం హాలులో ఆదివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు వంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని జానపద కళాకారులను గుర్తించి ఆదరించాలన్నారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం తరపున గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని, ప్రభుత్వానికి కళాకారులకు వారధిగా పనిచేసి కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద సంఘ మహిళా ప్రధాన కార్యదర్శి కవిత, రాష్ట్ర కార్యదర్శి డప్పు స్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు రాంచందర్, అధ్యక్షకార్యదర్శులు కృష్ణయ్య గౌడ్, లింగస్వామి, సలహాదారులు డి.రాములు, మురళీధర్ రావు, రాము, చెన్నకేశవ, పోలోజు సత్యం, సరిత, సాయి కుమార్, సురేష్, మండల ప్రతిధులు పాల్గొనగా, జిల్లాలో ఉన్న గ్రామీణ జానపద కళా రూపాలైన యక్షగానం, కూర్వడోలు, బతుకమ్మ, కోలాటం, కప్పు కవుడు, భజన బృందం, జానపద కళారూపాల నుండి కళాకారులు సమవేశాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

నాగర్‌కర్నూల్ రెడ్‌క్రాస్ సేవలు అభినందీయం

- అమెరికన్ రెడ్ క్రాస్ సభ్యుడు సిస్కొబీ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణాన్ని పరిశీలించి, రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటి సెక్రెటరీ రమేష్‌రెడ్డి జిల్లా కమిటి ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు రక్తదాన శిబిరాలు, చెంచులకు, వృద్దులకు సంచార వాహన సేవలు, చేంచులకు మగువ లడ్డూల పంపిణీ, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు అందిస్తున్న సీపీఆర్ ట్రైనింగ్ వివరాలను ఆయనకు తెలిపారు. ఈ సంద్భంగా అమెరికన్ రెడ్ సభ్యుడు సైంటిస్ట్ సిస్కొబీ రెడ్‌క్రాస్ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం సంచార వైద్య సేవలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లకు సీపీఆర్ ట్రైనింగ్ అందించడం లాంటి సేవా అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ భవన నిర్మాణానికి మా వంతు సాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇండస్ట్రియలిస్ట్ భాస్కర్ రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, రెడ్‌క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నాయనోనిపల్లి చైర్మన్‌గా శ్రీనివాసులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గత కొల్లాపూర్ పాలకుల కక్ష సాధింపు చర్యలో భాగంగా మైసమ్మ చైర్మన్ పదవి నుండి వైదొలిగి నాటి నుండి కోర్టులో వివరణ ఇస్తూ ఆదివారం కోర్టు ద్వారా ఆర్డర్ కాపీని మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా శనివారం రాత్రి బుడుగు శ్రీనివాసులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై కక్ష కట్టి గత పాలకులు నానా ఇబ్బందులు పాలు చేసి మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ పదవి నుంచి అన్యాయంగా తొలగించారని మంత్రి జూపల్లి కృష్ణారావు మళ్లీ పదవిని పొందినందుకు తనకు చాలా ఆనందంగా ఉందని న్యాయం ఎప్పుడూ గెలుస్తుందని ఆయన అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు దండు నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, డైరెక్టర్లు పెరమళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, దండు చంద్రయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య ఎంపీటీసీ శశికళ శివశంకర్, నాయకులు సింగోటి గౌడ్, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ..



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను స్థానిక ఎస్సై రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు సమస్యలపై నిరంతరం అన్వేషిస్తూ ప్రజలకు వారి సమస్యలపై వారిధిగా ఉండాలని, అదేవిధంగా వార్తలు కూడా నిక్కచ్చిగా రాస్తున్నటువంటి పత్రిక నవతెలంగాణ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముల్గల మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్.వెంకట్, డి.రామచందర్, లేట్ల ప్రశాంత్, లేట్ల ఉదయ్, స్థానిక విలేఖరి వట్టెం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో మోగిన 'నగరా'..

- యాజమాన్య కమిటీ ఎన్నికలకు విద్యాశాఖ నోటిఫికేషన్

నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వ పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలను ఈనెల 29న నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో యాజమాన్య కమిటీలు (ఎస్ఎంఎస్) ఎన్నికలు జరగనున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఎయిడ్ పాఠశాలలో కస్తూర్బా పాఠశాలలు మొత్తం 800కు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 76వేలపై విద్యార్థులు చదువుకుంటున్నారు. 2019 నుంచి పాఠశాలల్లో యాజమాన్య కమిటీలను ఎన్నికల ప్రక్రియ తీవ్ర జాప్యం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాంల పంపిణీ, పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు యాజమాన్య కమిటీలు కీలకపాత్ర పోషించాయి. వాస్తవానికి, ఏడాదికోసారి యాజమాన్య కమిటీలో ఎన్నికలు జరగవలసినప్పటికీ 2019 కోవిడ్ ప్రభావం కారణంగా యాజమాన్యం కమిటీలు ఎన్నికలు నిర్వహించలేదు. కొత్తగా వచ్చిన ప్రభుత్వాలు కమిటీలను రెన్యువల్ చేస్తూ వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యాశాఖ పైన పక్షాన ప్రారంభించింది.



కమిటీల బాధ్యతలు..

ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాఠశాలలో మౌలిక వసతులపైన పర్యవేక్షణ చేయవలసి ఉంటుంది. టాయిలెట్లు, మినరల్ వాటర్, క్రీడా మైదానం, ఏకరూప దుస్తుల పంపిణీ, పాఠశాలలకు వచ్చిన నిర్వహణ గంట నిధులపై, మనఊరు-మనబడి ప్రణాళికలు వచ్చిన నిధులు చేసిన అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజన అమలు తీరుపైన పర్యవేకణ చేయవలసి ఉంటుంది. ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులపైన చర్చించడం జరుగుతుంది.



యాజమాన్య కమిటీల ఎన్నిక విధి విధానాలు..

ప్రభుత్వ నిర్బంధంగా ప్రచారం ప్రాథమిక పాఠశాల 10మంది విద్యార్థుల తల్లిదండ్రులతో, ప్రాథమికోన్నత పాఠశాలలో 14మంది, ఉన్నత పాఠశాలలో 10మంది సభ్యులతో పాఠశాల యాజమాన్య కమిటీలు ఎన్నుకోవాల్సి ఉంటుంది. కమిటీ సభ్యుల పిల్లలు ఖచ్చితంగా పాఠశాలలో చదువుతూ ఉండాలి. ఏదైనా కారణం చేత విద్యార్థులు ఇతర పాఠశాలకు వెళ్లిపోతే కమిటీలో పదవులు కోల్పోతారు.

వేతన వెతలు..

- గిరిపుత్రుల గురుకులాల్లో గురువుల గొడ్డు చాకిరీ..!
- గెస్ట్, పార్ట్ టైం పేరుతో సర్కారు శ్రమ దోపిడీ
- ఏటా రూ.1162 కోట్లు నష్టపోతున్న పార్ట్ టైం పంతుళ్లు
- 20ఏళ్లుగా ఉమ్మడి ధనిక రాష్ట్రంలో అత్తెసరు జీతాలే
- కేజీ టు పీజీ మిషన్‌లో సమిధలుగా గురుకుల టీచర్లు

నవ తెలంగాణ-వంగూరు

తెలంగాణ గురుకులాల కీర్తి ప్రతిష్టలు ఎవరెస్టు ఎత్తులో శిఖరాయమానంగా వెలుగుతున్నా. ఆ గురుకులాల్లోని విద్యార్థులకు విద్యా బుద్ధులు చెబుతున్న గురువుల బతుకుదెరువు మాత్రం అత్యంత దయనీయంగా ఉంది. చాలీ చాలని వేతనాలతో బతుకు బండి లాగుతున్నారు. వారి ఉద్యోగ భద్రత తుమ్మితే ఊడిపోయే ముక్కులా ఉంది. మరో వైపు నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. పార్ట్ టైం, గెస్ట్, సీఆర్టీ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు తదితర పద్ధతుల్లో వీరిని నియమించుకున్న రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లుగా వారికి గౌరవప్రదమైన వేతనాలు మాత్రం ఇవ్వడం లేదు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కేజీ టు పీజీ మిషన్‌లో గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జ్ఞాన జ్యోతులు అయిన ఈ పార్ట్ టైం పంతుళ్లు తమ జీవితాలను పణంగా పెట్టి సమిధలుగా మారుతున్నారు.!

సకాలంలో అందని వేతనం...

గురుకులాల్లో పని చేసే పార్ట్ టైం టీచర్లకు వేతనాలు సకాలంలో అందడం లేదు. జీతాలు కూడా 'గొర్రెతోక బెత్తెడు' అన్న చందంగా ఉన్నాయి. డిగ్రీ, బీఈడీ, పీజీ పూర్తి చేసిన టీజీటీ, పీజీటీ టీచర్‌కు కేవలం నెలకు రూ.18వేలు మాత్రమే ఇస్తున్నారు. అలాగే డిగ్రీ, బీఈడీ, పీజీ పూర్తి చేసిన లెక్చరర్లకు నెలకు కేవలం రూ.23వేలు మాత్రమే ఇస్తున్నారు. అదీ సకాలంలో ఇవ్వడం లేదు. వీరు చేసే పని పేరుకు మాత్రమే పార్ట్ టైం. పని మాత్రం ఫుల్ టైం. అదనపు పని చేస్తున్నా అదనపు పనికి అదనపు వేతనం అందడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క గిరిజన కులాల్లోనే



1476మంది పార్ట్ టైం టీచర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారు.

కేజీ టు పీజీ మిషన్‌లో కీలక పాత్ర..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ మిషన్ అనే గొప్ప కార్యక్రమం ప్రారంభించింది. అందులో భాగంగా గురుకులాల సంఖ్యను పెంచింది. సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ మిషన్ అమలులో క్షేత్రస్థాయిలో పార్ట్ టైం టీచర్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే ప్రభుత్వం రెగ్యులర్ ఉపాధ్యాయులను మాత్రం ఒకే ఒక సారి భర్తీ చేసింది. ఆ పోస్టులు కేవలం 2శాతం మాత్రమే. మిగిలిన అందరినీ పార్ట్ టైం, గెస్ట్, ఔట్ సోర్సింగ్, సీఆర్టీ పద్ధతిన నియమించారు.

వేతనాల్లో అడ్డా కూలీ కన్నా అన్యాయం..

రెగ్యులర్ టీజీటీ ఉపాధ్యాయుల వేతనం నెలకు రూ.42వేల బేసిక్ పే ఉండగా పార్ట్ టైం టీచర్స్ వేతనం మాత్రం నెలకు రూ.18,200 మాత్రమే. రెగ్యులర్ పీజీటీ టీచర్స్ వేతనం నెలకు రూ.45,960. కానీ పార్ట్ టైం పీజీటీ వేతనం నెలకు రూ.23వేలు మాత్రమే. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు 400శాతం పెరిగాయి. ఈ పరిస్థితులలో తమ బతుకు దెరువు అడ్డా మీద పని చేసే ఒక కూలీ కన్నా కనాకష్టంగా మారిందని పార్ట్ టైం టీచర్స్ వాపోతున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 220 రోజులు పని చేసిన ప్రతి ఉపాధ్యాయుడిని క్రమబద్ధీకరణ చేయాలి. కార్మిక శాఖ మినిమమ్ వేజెస్ చట్టం ప్రకారం కూడా క్రమబద్ధీకరణ చేయాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రతి శ్రమ జీవికి నెలసరి వేతనంగా కనీసం రూ.25వేలు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇవన్నీ పట్టించుకోవడం లేదు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు, పార్ట్ టైం ఉపాధ్యాయులకు ఇస్తున్న వేతనం భారీ వ్యత్యాసం ఉంది.

ఏటా రూ.1162 కోట్ల శ్రమ దోపిడీ..

కేజీ టు పీజీ మిషన్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బీఈడీ అభ్యర్థులను ప్రధానంగా ఎన్నుకొని శ్రమ దోపిడీ ప్రారంభించింది. ఒక రెగ్యులర్ ఉపాధ్యాయుడికి ఇచ్చే వేతనం ఒక పార్ట్ టైం టీచర్‌కు ఇచ్చే వేతనంలో భారీ వ్యత్యాసం ఉంది. పైన తెలిపిన బేసిక్ పే వేతనం ప్రకారమే ఒక టీజీటీ ఉపాధ్యాయుడు ఒక విద్యా సంవత్సరంలో రూ.2,16,500 కోల్పోతున్నాడు. 12 నెలల కాలానికి అయితే రూ.2,71,500 నష్టపోతున్నాడు. అదే పీజీటీ టీచర్స్ అయితే రూ.2,75,640 నష్టపోతున్నాడు. టీజీటీ పీజీటీ టీచర్స్ ఇద్దరు కలిసి ఒక విద్యా సంవత్సరంలో రూ.54,71,140 నష్టపోతున్నారు. ఒక్క గిరిజన గురుకులాల్లో పని చేసే 1476మంది అంతా కలిసి ఒక విద్యా సంవత్సరంలో (తొమ్మిది నెలలు) రూ.72,68,26,760 నష్టపోతున్నారు. 12 నెలల కాలానికి అయితే గనుక ఈ 1476మంది రూ.1,162 కోట్ల నష్టపోతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 110 గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి.

అందరినీ రెగ్యులరైజ్ చేయాలి..



గురుకుల పాఠశాల విద్యా వ్యవస్థ ఏర్పడిన అప్పటి నుండి ఇప్పటి వరకు రెగ్యులరైజ్ కాని అందరినీ రెగ్యులరైజ్ చేయాలి. నేను 15 ఏళ్లుగా పార్ట్ టైం అధ్యాపకుడిగా పని చేస్తున్న. గురుకుల బోర్డు నియామక ప్రక్రియ చేపట్టిన ప్రతిసారీ మాకు అన్యాయం చేస్తుంది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాజ్యాంగం చెబుతోంది. నిరుద్యోగతను ఆసరా చేసుకొని పార్ట్ టైం, గెస్ట్, సీఆర్టీ, ఔట్ సోర్సింగ్, కాంటాక్ట్ వంటి ముద్దు పేర్లు పెట్టి శ్రమ దోపిడీ చేస్తున్నారు. ఇప్పటికే విధుల్లో ఉన్న మమ్మల్ని అందరినీ రెగ్యులర్ చేయాలి.

-జర్పుల సరియా నాయక్, గురుకుల లెక్చరర్ అండ్ టీచర్స్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అన్ని గురుకుల సొసైటీల్లో రెగ్యులర్ చేయాలి...



కేజీ టు పీజీ మిషన్ సక్సెస్ కావడానికి పార్ట్ టైం, గెస్ట్, సీఆర్టీ, కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ టీచర్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం గురుకుల బోర్డు నియామకంలో ఏళ్ల తరబడి పని చేస్తున్న వారికి ఎలాంటి గ్రేస్ పాయింట్లు ఇవ్వడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాల్లో ఇప్పటికే పని చేస్తున్న అందరినీ రెగ్యులర్ చేయాలి.

-శేఖర్, గురుకుల లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి

లెనిన్ 100వ వర్ధంతి

నవతెలంగాణ-కందనూలు

రష్యన్ విప్లవ పోరాటయోధుడు లెనిన్ 100వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరదం పర్వతాలు మాట్లాడుతూ రష్యన్ విప్లవం తీసుకురావడంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ చాలా కీలకపాత్ర వహించారన్నారు. మార్క్స్, ఎంగిల్స్ సమాజ సూత్రాలు కనుగునంగా కార్మిక, కర్షక మైత్రిని పెంపొందించడం ద్వారా లెనిన్ ఆనాడు రష్యాలో జార్జ్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి విప్లవాన్ని సాధించడమే కాదు, అనేక దేశాలకు ఈ విప్లవం మార్గదర్శకంగా ఉందన్నారు. లెనిన్ నడిపిన ఈ విప్లవం మార్గదర్శకంగా ఉందన్నారు. రాజ్యం, సూత్రాలు ప్రపంచంలో అనేక దేశాలకు, కమ్యూనిస్టు దేశాలకు సూత్రాలు ఆదర్శంగా నిలబడ్డాయన్నారు. నేడు భారతదేశంలో ఉన్న పరిస్థితులకు లెనిన్ సూత్రాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. లెనిన్ ఆరోజు కమ్యూనిస్టు గ్రూపులన్నీ ఐక్యం కావాలి, కార్మిక వర్గం ఉధృతమైనటువంటి పోరాటాలు నిర్వహించాలి, బలమైన కమ్యూనిస్టు పార్టీలను నిర్మించాలని చెప్పాడని గుర్తు చేశారు. కార్మిక, కర్షక మైత్రిని పెంపొందించడం కోసం భారతదేశంలో సంయుక్తా కిసాన్ మోర్చా ఏర్పడి, కార్మిక సంఘాలన్నీ కలు పుకొని ఇప్పటికే పోరాటాలు చేస్తున్నాయన్నారు. దానికి అనుగుణంగానే వచ్చేనెల ఫిబ్రవరి 16 తేదీ నాడు దేశవ్యాప్తంగా సమ్మె-గ్రామీణ బంద్‌ను పారిశ్రామిక, ఉద్యోగులు కూడా ఒకరోజు సమ్మె కార్యక్రమాన్ని తీసుకోబోతున్నారు. లెనిన్ ఆశ యాలను ముందుకు తీసుకు పోవడం కోసం సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, నాయకులు వెంకటేష్, మహేష్, రామకృష్ణ, తిరుపతయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాలకు భూమిపూజ

నవతెలంగాణ-పెద్ద కొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో ఆదివారం వైస్ ఎంపీపీ దీపికా లక్ష్మణరావు, విశ్వబ్రాహ్మణుల సంఘం ప్రసాద చారి రజక సంఘం సభ్యులు తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాల కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ లోకినేని దీపిక లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్ ఆచారి అలాగే భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం నైజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాల కు భూమి పూజ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతు సమన్వయ సభ్యులు మాజీ అధ్యక్షులు లోకనేని లక్ష్మణరావు , లోకినేని శ్రీనివాస్ రావు , కోట్ల శ్రీనివాసరావు, చీర్ల కృష్ణ, రజక సంఘ సభ్యులు యాస రామచంద్ర , యాస స్వామి , శివ విశ్వబ్రాహ్మణ సంఘంఅధ్యక్షులు ప్రసాద్ చారి గారు, శ్రీనివాస్ చారి , పెద్దలు బాలకిష్టయ్య చారి , వెంకటేశ్వర్ల చారి, భవాని చారి , కరుణాకర్ చారి , ఎల్లోజూ అరవింద చారి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు, జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- విజయం సాధించిన పోలీస్ టీం

కందనూలు : స్నేహంగా ఉందామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. ఫ్రేండ్లీ మ్యాచ్‌ను పురస్కరించుకుని ఆదివారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు అధికారి కొట్ల తిరుపతయ్యల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో పోలీసులు, జర్నలిస్టులకు ఫ్రేండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడారు. క్రిడలపట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి కలిగి ఉండాలన్నారు. ఇలాంటి స్నేహపూర్వక పోటిలు మరిన్ని జరిగితే ఐకమత్యంగా ఉండవచ్చునని తెలిపారు. క్రీడల వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ పోటీలో జిల్లా పోలీస్ జట్టుకు కెప్టెన్‌గా జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ వహించగా మీడియా జట్టుకు సీనియర్ జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. 12 ఓవర్ల మ్యాచ్‌ను ఇరుజట్లు నిర్ధారణ చేసుకున్నారు. తొలుత టాస్ గెలిచిన పోలీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది నిర్ణీత 12 ఓవర్లలో బ్యాటింగ్‌కు దిగిన పోలీసు జట్టు 12 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ దిగిన మీడియా జట్టు ఐదు వికెట్ల నష్టానికి నిర్ణిత ఓవర్లలో 99 పరుగులు పూర్తి చేయడంతో మ్యాచ్ ముగిసే సరికి జిల్లా పోలీసు జట్టు 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. మీడియా జట్టులో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అచ్చంపేటకు చెందిన భరత్ రెడ్డికి, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించారు. అనంతరం రన్నరపు జట్టుగా నిలిచిన మీడియా జట్టు బృందానికి రన్నరప్ కప్పును ఎస్పీ అందజేశారు. మీడియా జట్టు కెప్టెన్ దినకర్ మాట్లాడుతూ ఈ యాంత్రిక ప్రపంచంలో క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ సత్సంబంధాలను ఏర్పరిచే విధంగా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం చాలా సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు డీఎస్పీ మోహన్‌కుమార్, అమ్రాబాద్ సిఐ ఆదిరెడ్డి, ఎస్సై మహేందర్, ఆర్ఎస్ఐ గౌస్, శివ పాల్గొన్నారు.



బీసీలను విస్మరించే పార్టీలకు గుణపాఠం తప్పదు

- నామినేటే పదవుల్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో బీసీలను విస్మరించే పార్టీలకు గుణపాఠం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రావలసిన నామినేట్ పదవుల మాట వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వేచ్ఛ, మానవత్వం, ఆత్మగౌరవం నినాదంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు నామినేటెడ్ పదవుల పంపకంలో ఆ వర్గాలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వర్గాలను విస్మరిస్తే భవిష్యత్తులో ఆ పార్టీకే నష్టం జరుగుతుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలను విస్మరించినందున ఆ పార్టీకి ఆ వర్గాల ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికలలో గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. బీసీలంతా కాంగ్రెస్‌కు అండగా నిల్చారని అన్నారు. సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయం చూపించాలని కోరారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో 12 మందికి అవకాశం కల్పిస్తే అందులో కేవలం ఇద్దరు బీసీలకే మంత్రి పదవులు దక్కినట్లు ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈరోజు ప్రకటించిన నాలుగు క్యాబినెట్ హోదా పదవులలో ఒక్క బీసీకి కూడా అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలోనైన బీసీలకు సముచితస్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు నగేష్ గౌడ్, రాజేందర్, దుర్గాప్రసాద్, నరసింహ, రమేష్ బాబు, విజయ్‌గౌడు ఉన్నారు.



ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- రైతులపై చవితి ప్రేమ చూపుతుంది అని తెలుస్తోంది

వంగూరు : ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులపై చవితి ప్రేమ చూపుతుందని, గెలిచిన వెంబడే డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ పోయిందని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రికి మంత్రులకు సయోధ్య కుదరక ఎవరు ఏమి హామీలు ఇస్తున్నారో వారికే తెలియడం లేదని ఇది విడ్డూరంగా ఉందని ఆయన ఎదవ చేశారు. ఇచ్చిన 6 గ్యారంటీల సంగతి మర్చిపోయి, ప్రస్తుతం 100 రోజుల సమయం కావాలని కాలయాపన చేస్తూ ఎన్నికల స్టంట్ పేరుతో మరలా ఎంపీ ఎలక్షన్ తర్వాత చూద్దామని మాయ మాటలను చెప్పి మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నడ్డిపై భారం మోపుతూ పశుగ్రాసం కట్ చేసే మిషన్‌కు కూడా మీటర్లు అమర్చి, లేకుంటే కేసులు చేస్తామని విద్యుత్ అధికారులే స్పష్టంగా తేల్చి చెప్పటం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మేము అనలేదని అనటం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటివరకు గ్యాస్ సిలిండర్లు లేవు మహిళలకు 2500 లేవు ఉచిత విద్యుత్ ఉసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సీఎం సొంత నియోజకవర్గ కావడంతో అభివృద్ధి అవుతుందని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు ఆనంద్ రెడ్డి, రాజ రంగారావు, కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, కదారి రవి యాదవ్, నరసింహారెడ్డి, జంగయ్య, దేవా, నాగేష్, తిరుపతయ్య, కృష్ణ పరమేష్, కమలాకర్, వెంకటస్వామి, దామోదర్, రామచంద్రం, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

భవన నిర్మాణ కార్మికులకు ..
సంక్షేమ బోర్డు నుంచి నిధుల మంజూరు



ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణం కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి భవన నిర్మాణం కార్మికురాలు శంకరమ్మ రైకల్ అనంతమ్మ , కార్మికుడు గుర్రాల తిప్ప య్యకి మ్యారేజ్ గిఫ్ట్ , ప్రసూతి కానుకగా ఒక్కొక్కరికీ రూ. 30 వేల చొప్పున మొత్తం రూ. 90వేలు ప్రభుత్వం నుంచి మంజూ ర య్యాయి. ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక జిల్లా నాయకుడు కనక రాయుడు , కురువ లింగప్పలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మి కులు అందరూ లేబర్ కార్డు చేసుకోవాలని కోరారు. దీంతో సాధారణ మరణానికి రూ. లక్ష 30 వేలు, యాక్సిడెంట్ అయితే ఆరు లక్షల 30 వేలు కార్మిక శాఖ నుంచి కార్మికులకు వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వడ్ల కృష్ణయ్య బుడ్డ కిష్టప్ప , మేస్త్రి అంజప్ప, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోండి : అదనపు కలెక్టర్



ఊట్కూర్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని జిల్లా అదుపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ 31 నుంచి 41 ఓబ్లాపూర్ పోలింగ్ స్టేషన్ 30 మండలంలోని పడిగి మర్రి, ఆమిన్పూర్ లో ప్రత్యేక ఓటర్ నమోదు, సవం ణల కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఓటర్ల నమోదు ఫారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 21 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు ,సవరణల కార్యక్రమం చేపట్టినందున ఓటరు జాబితా నమోదు సవరణలు చేపట్టినట్లు తెలిపారు. ఫారం - 6 ద్వారా కొత్త ఓటర్ నమోదు చేసుకున్నారని తెలిపారు. అభ్యంతరాలు, ఆక్షేపణలు, సవరణలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ని ఫారములు దాఖలు చేశారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ శ్రీనివాస్ , బీఎల్ఓలు పాల్గొన్నారు.

తరగతిగదే.. స్టాఫ్ రూమ్..!

- స్టాఫ్‌రూమ్ లేక ఇబ్బందుల్లో.. ఉపాధ్యాయులు, విద్యార్థులు
- ఆగిన స్టాఫ్ రూమ్ గది నిర్మాణపనులు
- ఉన్నతాధికారులు స్పందించాలి
- స్టాఫ్‌రూమ్ నిర్మించాలని సిబ్బంది వేడుకోలు





ఊట్కూర్ : పాఠశాలకు విద్యార్థులకు సరిపోయి గదులున్న ఉపాధ్యాయుల కోసం పాఠశాలలో గది (స్టాఫ్ రూమ్)కరువైంది. సంవత్సరాల తరబడి తరగతి గదిలోనే ఒకపక్క విద్యార్థులు చదువులు కొనసాగిస్తుండగా.. మరోపక్క ఉపాధ్యాయులు స్టాప్ రూట్ ఏర్పాటు చేసుకున్న పరిస్థితి మండలంలోని చిన్న పొర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకున్నది . చిన్నపొర్లలో మండల పరిషత్ పాఠశాల ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు కొనసాగుతుంది. పాఠశాలలో దాదాపు 181 మంది విద్యార్థులు తమ చదువులను కొనసా గిస్తున్నారు. ఐదు తర్వాత గదులున్నాయి.. ఐదు మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బోధనలు చేస్తున్నారు. ఇలా ఉండగా మరో పక్క పాఠశాలకు ఉపాధ్యాయుల కోసం స్టాప్ రూమ్ కరువైపోయింది. స్టాఫ్ రూవమ్ నిర్మాణం గత ఏడు సంవత్సరాల క్రితం ఆగిపోయింది. అప్పటినుండి నేటి వరకు స్టాప్ రూమ్ లేకపోవడంతో పాఠశాలలో ఒక తరగతి గదిలో ఒకపక్క విద్యార్థులు కూర్చొని విద్య బోధనలు చేస్తుండగా మరోపక్క ఉపాధ్యాయులు స్టాప్ రూమ్ గా ఏర్పాటు చేసుకున్నారు. దీంతో అటు విద్యార్థులకు విద్య బోధనలు చేసేటప్పుడు ఇబ్బందికరంగా మారింది. అలాగే ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్న ఇబ్బంది గా మారిందని ఉపాధ్యాయుల బృందం పేర్కొంటున్నారు.

పిల్లర్లకే..పరిమితం

పాఠశాలకు స్టాఫ్ రూవమ్ నిర్మించాలని గత ఏడు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించారు. పిల్లర్లు వేశారు.. అక్కడితో అయిపోయింది. గత 2022 డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్ పాఠశాల తనిఖీలో భాగంగా వచ్చినప్పుడు కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లడం జరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అప్పట్లో కలెక్టర్ స్పందించి పనులు ప్రారంభించాలని వీటికి గాను నిధులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారని, కానీ ఇప్పటివరకు సమస్య మాత్రం పరిష్కారం కాలేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ఇబ్బందుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు..

స్టాఫ్ రూమ్ లేక ఇబ్బందికరంగా మారిందని పాఠశాలకు సంబంధించిన సమావేశాలు రికార్డుల పనులు చేసుకోవాలన్న గదిలేకపోవటంతో ఇబ్బందికరంగా మా రిందని ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్ , ఉపాధ్యాయులు ఆనంద్ పేర్కొన్నారు. ప్రస్తుతం తరగతి గదిలో స్టాఫ్‌రూమ్ కొనసాగించడం ఇబ్బందికరంగా మారిందని తెలిపారు.

స్టాఫ్ రూమ్‌ను నిర్మించాలి..



సంబంధిత అధికారులు స్పందించి ఆగిపోయిన నిర్మాణం పనులను కొనసాగించి స్టాఫ్‌రూమ్ ను ఏర్పాటు చేయాలి. గతంలో అర్ధాంతరంగా పాఠశాల స్టాఫ్‌రూమ్ నిర్మాణ పనులు ఆగిపోయాయి. తప్పని పరిస్థితిలో తరగతి గదిలో స్టాఫ్ రూమ్ ఏర్పాటు చే యడం జరిగింది. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- జగదీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

లెనిన్ స్ఫూర్తితో ..
ప్రజా పోరాటాలు నిర్వహిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి
- లెనిన్ శత వర్ధంతి సభ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచ వ్యాప్తంగా నియంతలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్య పోరాటాలు చేయడమే మహనీయుడు లెనిన్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్‌లో ఉప్పేర్ నరసింహ అధ్యక్షతన జరిగిన లెనిన్ శత వర్ధంతి సభలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ 1924 జనవరి 21 నాటికీ ఆయన మరణించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశావ్యాప్తంగా ఆయనకు నివాళులర్పించి, ఆమహనీయుడి త్యాగాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అయన రష్యాలో జార్ చక్రవర్తులకు వ్యతిరేకంగా కార్మికుల పట్ల అనుసరిస్తున్న దోపిడీ, పీడన నియంతపాలన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరినీ సంఘటితపరిచి పోరాటాల ద్వారా ప్రపంచంలో మొట్టమొదటిసారిగా 1917లో రష్యాలో కార్మిక వర్గ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. మార్క్స్ అసంపూర్తిగా ఉన్న పెట్టుబడి గ్రంథాన్ని పూర్తి చేసి సమాజానికి అందించారని అన్నారు, నాడు ఆ మహనీయులు రచించిన పెట్టుబడి గ్రంథం నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక రకాల సవాళ్ళ, సంక్షోబాలకు పరిష్కారాలు చూపుతూ మానవులకు మార్గద ర్శకంగా ఉందని అన్నారు. సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉత్పత్తిని సృష్టించిన కార్మిక వర్గానికి ఉత్పత్తి ఫలాలు దక్కడం కోసం శ్రామిక రాజ్య స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభాలు అత్యంత సాధారణమని, సంక్షోభాలనే సవాళ్లుగా మార్చుకుని కార్మికవర్గం పోరాబాట నడవాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలకు ఓట్లు , సీట్లు ముఖ్యం కాదని ఈ సమాజంలో దోపిడీ వర్గంఉన్నంతకాలం పీడితులు,అణగారిన వర్గాలకు అండగా కమ్యూనిస్టులు ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. సరళీకరణ విధానాలు వేగవంతమైన తర్వాత పాలకులు, ప్రజలు, కార్మికుల మధ్య వైశామ్యాలు పెంచే ప్రయత్నం పెరిగిందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం వసుదైక కుటుంబ భావనతో ఐక్య పోరాటాలతో శ్రామిక రాజ్య స్థాపనకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజేంద్ర , రామకృష్ణ, భద్రి, తిరుపతి , సీఐటీయూ నాయకులు రంగన్న, ఆంజనేయులు , నర్సింలు , వెంకటన్న , పరశురాం పాల్గొన్నారు.

లెనిన్ ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు జీ. రాజు, మండల కార్యదర్శి బీ.నరసింహ



అలంపూర్ : లెనిన్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు జీ. రాజు, మండల కార్యదర్శి బీ.నరసింహ అన్నారు. ఆదివారం అలంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో లెనిన్ శత వర్ధంతి సభను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు జీ. రాజు, మండల కార్యదర్శి బీ.నరసింహ మాట్లాడుతూ లెనిన్ రష్యా దేశస్తుడని, సమ సమాజ నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. సోషలిస్ట్ వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం చేశారని, కార్మికుల హక్కులు, వెట్టిచాకిరీ విముక్తి కోసం పాటు పడ్డారని అన్నారు. లెనిన్ మరణించి ఇప్పటికీ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేటికీ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారీ వ్యవస్థలో ప్రజలు మగ్గు తున్నారని, ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భారత దేశంలో ఇప్పటికీ కుల, మత వ్యత్యాసాలతో ప్రభుత్వాలు ప్రజలను విడగొట్టి పాలిస్తున్నాయని విమర్శించారు. అనంతరం లింగనవాయి గ్రామంలో లెనిన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీకే.ఈదన్న, మండల కమిటీ సభ్యుడు కె.నాగరాజు, ఆశన్న, అల్లిఅక్బర్, టీ.నరసింహ, రహీం, సిద్ధయ్య, ఏలీయా, మాలిక్ బాషా, ఆటో డ్రైవర్లు నరసింహ, వెంకటేష్, కుమార్, గూడెంరాముడు, రవి, రాముడు, రఫిక్ పాల్గొన్నారు.

మక్తల్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు



ఊట్కూర్ : మక్తల్‌లో ఆదివారం జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఊట్కూర్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు కొక్కు శంకర్ , ఊట్కూర్ టౌన్ నాయకులు లింగం , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి , లక్ష్మీ కాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి , కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, జలాల్ , అర్బత్ , అజీమ్, మల్లెపల్లి అశోక్ , చందాపురం రవి కుమార్, చిన్న పొర్ల గ్రామం నుంచి మహమ్మద్ హుస్సేన్, ప్రశాంత్ , పగిడిమారి గ్రామం నుంచి విష్ణుమూర్తి గౌడ్ , అశోక్ గౌడ్, మొగలప్ప గౌడ్ , ఆదం పాషా , దుబాయ్ హనుమంతు, లక్ష్మణ్ , నాగేష్, బిజ్వర్ గ్రామం నుంచి నాగేష్ గౌడ్ , వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్య కర్తలు , అభిమానులు తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఊట్కూర్ : మున్నూరు కాపు సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మండ లకేంద్రంలో స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డితో పాటు మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు బాల్‌రెడ్డి, ఎల్కోటి జనార్దన్ రెడ్డి , ఎల్కోటి లక్ష్మీ కాంత్ రెడ్డి , మోహన్‌రెడ్డి , ఎం. లక్ష్మారెడ్డి ప్రతా ప్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

- పల్లెల్లో.. ఏరులై పారుతున్న మద్యం
- రోడ్డుకిరువైపుల వెలసిన మద్యం దుకాణాలు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు



ఉండవల్లి : మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అని తెలిసి కూడా ప్రభుత్వం ఉన్నతా అధికారులు ఆదాయం కోసం పిచ్చలివిడిగా వైన్ షాపులను ఏర్పాటు చేసి రాబడే ధ్యేయంగా పని చేస్తుంది. ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందనడంలో సందేహం లేదు. 44వ జాతీయ రహదారి మీదుగా రోడ్డుకు సమీపంలో వైన్స్ దుకాణాలు వెలిశాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా జాతీయ రహదారి వెంబడి వాహనాలు వెళ్తుంటాయి. నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని విమర్శలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దు టోల్గేట్ వద్ద వాహనాలు రద్దీ ఉన్న ప్రదేశంలోనే వైన్స్ దుకాణాలు ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్న .. అధికారులు పట్టనట్లు వ్యవహరించడం విశేషం. అల్లంపూర్ నియోజకవర్గం లోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లోనూ బెల్టుషాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయించడం కొసమెరుపు.గ్రామీణ ప్రాంత ప్రజలు , యువకులు సైతం మద్యానికి బానిసై కుటుంబాలను నాశనం చేసుకుంటున్న పరిస్థితులు లేకపోలేదు. గ్రామీణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపుల పై ఎక్సైజ్ శాఖ పోలీసులు, తనిఖీ అధికారులకు నెలల మామూలు ఇచ్చుకోవాల్సిందే.. లేకుంటే కేసులు బనాయించి ఇబ్బందులు పాలు చేస్తారని పలువురు చర్చించుకుంటున్నారు. దీనికి తోడుగా అదనంగా రూ.20 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. వైన్స్ ల దగ్గర కూడా పెద్ద మొత్తంలో మద్యం నీల్వ చేసుకొని విక్రయిస్తున్నట్లు సమచారం.

పట్టించుకునే వారు కరువు..

సరిహద్దు సమీపంలో వెలిసిన వైన్స్‌ల దగ్గర నిత్యం గొడవలు జరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు లేకపోలేదు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి మద్యం తాగేందుకు ఇక్కడికి వచ్చి చెట్ల కింద.. రోడ్డు వైపులా కూర్చొని , ఎక్కడపడితే అక్కడ పడిపోయి పలువురిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో దుకాణ దారులు ఆడిందే ఆటా.. పాడిందే.. పాట అన్న చందంగా తయారైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించే వారిపై దాడులు సైతం జరిపే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు సమీపంలో ఉన్న వైన్లను తీసివేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాడవుతున్న పంటపొలాలు.

మద్యం దెబ్బకు పంటపొలాలు సైతం పాడైపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం మద్యంతో సమీపంలోని పంటపొలాలు పంట పండే పరిస్థితి లేవు. చెత్తాచెదారా గాజులు సీసాలు ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు అపరిశుభ్రత చేరి పంట పొలాలు నాశనమై పోతున్నాయని రైతు మద్ది లేటి శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

వైన్స్ దుకాణాల వద్ద మటన్ దుకాణాలు..

వైన్స్ దుకాణాల సమీప ప్రాంతాల్లో మటన్, చికెన్ బిర్యానీ వాటర్ ప్యాకెట్లు తదితర తిను బండారాలు దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయి స్తున్నారు.. వచ్చే ఆదాయంలో 10శాతం దుకాణ యజమానికి ఇవ్వాల్సిందే. రోజుకి సమీప దుకాణాల నుంచి లక్షల ఆదాయం వస్తుందని ఆరోపణలు లేకపోలేదు. వైన్స్ దుకాణానికి వచ్చిన మద్యం ప్రియులు రెస్టారెంట్లు బార్లు గంటలు నుంచి కూర్చొని తినుబండారాలు పైన ఆసక్తి చూయిస్తున్నారు. ఎక్కువ ఆదాయం వైన్ షాపు దుకాణాల యజమానులు లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. అక్రమాలకు కట్టడి లేకపోవడంతో రోజురోజుకు పెరిగిపోతుందని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజుకు కోటి ఆదాయం..

అల్లంపూర్ నియోజక వర్గం నుంచి మద్యం పైన వచ్చే ఆదాయం దాదాపు కోటి రూపాయలు వరకు ఉంటుందని అధికారుల అంచనా.. మద్యం వలన ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయము సమకూర్చుందని ఆలోచనతో విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రభుత్వం పేదోడి గుండెకు చిల్లు పెడుతుందనే విమర్శలు లేకపోలేదు.

రోడ్డు ప్రమాదాలు..

మద్యం ప్రియుల కారణంగా రోడ్డుకు ఇరువైపుల.. రోడ్డుకు అడ్డంగా వస్తుండటంతో వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక సంఘటనలు చోటు చేసుకుంటూ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్న ప్రమాదాలు మాత్రం నివారించని పరిస్థితి ఉందని విమర్శలు ఉన్నాయి. రాత్రి వేళలో వేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతున్న తగు చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతూనే ఉన్నాయని, రోడ్డు సమీపంలో వైన్స్ దుకాణాలు ఏర్పాటు చేయకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



ఓటర్ జాబితాలో ..
తప్పులకు ఆస్కారం ఉండొద్దు : కలెక్టర్

నారాయణపేటటౌన్ : ఓటరు జాబితాలో తప్పులకు ఎలాంటి ఆస్కారం ఉండరాదని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం నారా యణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు సహాయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. సహాయ కేంద్రంలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లను మరణ ధ్రువపత్రం ఆధారంగా తొలగించాలని సిబ్బందికి సూచించారు. జాబితాలో ఓటర్ల ఫోటోలు సరిగ్గా లేకపోతే కొత్త ఫోటోలు తెప్పించుకుని సరి చేయాలన్నారు. వంద సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలగించిన డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి జాబితా ను తయారు చేసి ఉంచుకోవాలని చెప్పారు. ఇకపై ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు గానీ, చనిపోయిన వారి ఓట్లు గానీ, ఏ చిన్న పొరపాటు ఉండటానికి వీలు లేదని స్పష్టం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఆవరణలో గల ఓటరు సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి ఓటర్ జాబితాలో ఫోటోలు సరిగ్గా లేని ఓటర్ల ను గుర్తించిన ఆయన వెంటనే కొత్త ఫోటోలు తెప్పించుకుని సరి చేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. సమయం తక్కువగా ఉందని, తొందరగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ..
మద్యం సేవిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ

గట్టు : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని గట్టు మండల ఎస్ఐ నందికర్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చ రించారు. మండల కేంద్రంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు గాను ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకునే వారిపై , లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ పోలీసులు



నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఆదివారం ట్రాఫిక్ పోలీసులు జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు, పెండింగ్ చలాన్లు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలాన్లకు ప్రభుత్వం కల్పించిన చలాన్ల రాయితీని జనవరి 31వ తేదీ వరకు పొడగించడం జరిగిందని ,వాహనదారులు వెంటనే చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, భగవంతు, దేవేందర్ పాల్గొన్నారు.

అయోధ్యకు పాదయాత్ర

క్రిష్ణా : క్రిష్ణా మండలం తంగడిగి గ్రామానికి చెందిన మహేష్ అయోధ్య మందిరాన్ని దర్శించుటకు ఆదివారం పాదయాత్రను ప్రారంభించాడు. రామ జన్మభూమి అయోధ్య రామ మందిరాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనే తపనతో గ్రామం నుంచి 1400 కిలోమీటర్లు ఉన్న అయోధ్య రామ మందిరానికి కాలినడకతో పాదయాత్రను ప్రారంభించారు. గజగజా వణికించే చలిలో కూడా రాముడిపై ఉన్న భక్తితో ముందడుగు వేసి ఏకతా సందేశం ఇస్తున్నాడని గ్రామస్తులు ఆయన్ని అభినందించారు.

ఓటర్ జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలి : కలెక్టర్



ఇటిక్యాల : ఓటర్ జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ బీఎల్ఓలకు సూచించారు. ఆదివారం మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలోని 10 వ పటాలం జిల్లా పరిషత్ పాఠశాల, ఇటిక్యాల మండలం ఇటిక్యాల, పెద్ద దిన్నె గ్రామా లలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బీ.ఎల్.ఓ. ల వద్ద ఓటర్ జాబితా, అవసరం మేర ఫారం-6,7,8 అందు బాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పులు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా అనే వివరాలు బీ.ఎల్. ఓలను అడిగి తెలుసుకున్నారు.ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, తదితర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్లు, చనిపోయి న ఓటర్ల పై ద్రుష్టి పెట్టాలని, ఓటరు జాబితాలో ఉన్న పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వలస వెళ్లిన ఓటర్లు, తదితర ఓటర్ల విషయంలో పూర్తి జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని, ఓటరు జాబితాలో తొలగింపులపై దృష్టి పెట్టి పూర్తి చేయాలనీ అన్నారు. అనంతరం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కలెక్టర్ సందర్శించగా ఆలయ అర్చకులు పూర్ణ కుంబం తో ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో అర్చనలు నిర్వహించి కలెక్టర్ స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు నందిని, నరేందర్ , ఆయా గ్రామాల బీఎల్వోలు, సూపర్ వైజర్‌లు ఉన్నారు.



నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నారాయణపేట
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

మల్లు రవికి అభినందనలు



నవతెలంగాణ - ఊరుకొండ

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి గారిని ఢిల్లీ అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల తెలంగాణ జన సమితి జడ్చర్ల ఇంచార్జ్ ఆలకుంట వెంకటేష్ ఆదివారం ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, తెలంగాణ జన సమితి సీనియర్ నాయకులు సదానంద గౌడ్, నాయకులు మల్లేష్, ఆలకుంట శంకర్, పవన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని జొన్నలబోగూడ గ్రామానికి చెందిన రాజు శిరీష ల కుమారుడు ధ్రువరాం జన్మదిన వేడుకకు ఆదివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై ధ్రువరామును దీవించారు కార్యక్రమంలో దేవుల్ తిరుమలపురం గ్రామ సర్పంచ్ వి సత్యం ,వెన్న చర్ల గ్రామ ఎంపీటీసీ డి రవికుమార్, కవి గాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్, జొన్నల బొగుడ గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ కురుమూర్తి, జొన్నల బొగుడ గ్రామ మాజీ ఎంపిటిసిలు ధర్మేందర్, భద్ర నాయక్, దేవుని తిరుమలాపూర్ వార్డ్ మెంబర్ మెంబెర్ బొల్లె విష్ణు,జరుపటి రాజు, పెద్దకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు దాదే కుర్మయ్య, వెంకటస్వామి, ఎండి సలీం, మహేషు విజయ్ ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి ఎంపిక పట్ల హర్షం..

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ



కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ఎంపిక పట్ల ఊరుకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధ్యాప నిఖిల్ రెడ్డి మాటా ్డుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పట్టు విడువని విక్రమార్కుడిలా అహర్నిశలు కష్టపడి పని చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మల్లురవి గారికి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని ఆయన అన్నారు. రాజకీయంగా డాక్టర్ మల్లు రవి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నిఖిల్ రెడ్డి ఆకాంక్షించారు.

మల్లు రవికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆమనగల్

ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవిని రేవంత్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్టు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా పనిచేయాలని మల్లు రవి సూచించినట్టు ఆసిఫ్ అలీ పేర్కొన్నారు

చాకలి ఐలమ్మ, శ్రీకాంత్ ఆచారి ఆవిష్కరణ కోసం భూమి పూజ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో ఆదివారం వైస్ ఎంపీపీ దీపికా లక్ష్మణరావు, విశ్వబ్రాహ్మణుల సంఘం ప్రసాద చారి రజక సంఘం సభ్యులు తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి మరియు తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాల కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ లోకినేని దీపిక లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్ ఆచారి అలాగే భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం నైజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాల కు భూమి పూజ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతు సమన్వయ సభ్యులు మాజీ అధ్యక్షులు లోకనేని లక్ష్మణరావు , లోకినేని శ్రీనివాస్ రావు , కోట్ల శ్రీనివాసరావు గ,చీర్ల కృష్ణ,రజక సంఘ సభ్యులు యాస రామచంద్ర , యాస స్వామి , శివ విశ్వబ్రాహ్మణ సంఘంఅధ్యక్షులు ప్రసాద్ చారి గారు, శ్రీనివాస్ చారి , పెద్దలు బాలకిష్టయ్య చారి , వెంకటేశ్వర్ల చారి, భవాని చారి , కరుణాకర్ చారి , ఎల్లోజు అరవింద చారి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి అండ

నవతెలంగాణ- తలకొండపల్లి

స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. మిడ్జిల్ మండల పరిధిలోని మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన తిరుపతి(32) వారం రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న 2006-07 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 35 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంల రాములు, శ్రీశైలం, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీసాల మైసమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచె ందింది. ఈ విషయాన్ని తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలుసుకొని తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి రూ. 3 వేలు, ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ రూ. 2 వేలు మీసాల మధు ద్వారా ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మధు, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మల్లేష్, యాదయ్యగౌడ్, మహేష్, శేఖర్ గౌడ్ మైసయ్య, మహేష్ , లక్ష్మయ్య, గోపాల్, పెంటయ్య, మల్లయ్య జంగయ్య శంకరయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గౌరిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి మేనేజింగ్ డైరెక్టర్ శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి రూ.30 వేలు స్థానిక సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరాళం అందజేసిన మేనేజింగ్ డైరెక్టర్ శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పీఎసీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, దేవుని పడకల్ సర్పంచ్ శ్రీశైలం, గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్, బాల్‌రెడ్డి, మధు, సురేందర్‌రెడ్డి, లింగారావ్‌పల్లి సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గిన్నారు.

.'క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి'

యాచారం : క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపోందిస్తాయని సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, టీచర్ జి. ఏఫ్రైమ్, మాజీ ఉపసర్పంచ్ జోసెఫ్‌లు అన్నారు. మండల పరిధిలోని కుర్మిద్దలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కేపీ ఎల్ సీజన్-05 క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు ఆదివారం నగదుతో పాటు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి రూ.25వేలు సన్ రైజస్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ కళ్యాణ్, ద్వితీయ బహుమతి రూ.15వేలు చెన్నై జట్టు కెప్టెన్ అరవింద్‌కు అంద జేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసి కోల్లా సానికి దోహదం చేయడంతో పాటు యువకుల మధ్య స్నేహభావం, ఐక మత్యం పెరుగుతుందన్నారు. . కార్యక్రమంలో కుమార చారి, కే శ్రీరాములు, కే. మహేందర్, రవీందర్, మెడమోని రవి, నేనావత్ శ్రీకాంత్, ఆర్గనైజర్లు కే. సురేష్, ఎస్. సురేందర్, క్రీడాకారులు తదితరులున్నారు.

వేద జల్లె విధానం వైపు..

రైతన్న చూపు..

- నాటు సమయంలో కూలీల కొరత
- 50 ఎకరాలలో వెదజల్లే పద్ధతిలో వరి పంట సాగు
- యాసంగి సీజన్లో ఐదు నుంచి 6000 ఖర్చు
- గోవర్ధనగిరి, గోపాల్దిన్నె, రైతుల అవేదన
- పట్టించుకొని పాలకులు

మండలంలో పలు గ్రామాలలో రైతులు మూసపద్ధతిలో కాకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వరిని సాధారణ పద్ధతిలో కాకుండా వడ్లు వెదజల్లే విధానంలో సాగు చేస్తూ అధిక లాభాలు పొందుతున్నారు.పొలాన్ని ట్రాక్టర్ తో దున్ని నారు పోసి కూలీలతో నాటు వంటి పనులకు స్వస్తి చెప్పి దమ్ము చేసిన పొలాలలో వడ్లు వెదజల్లే విధానంతో మంచి దిగుబడులు పొందుతున్నారు. మండలంలో గత యాసంగి సీజన్లో సుమారు 12000 ఎకరాలు రైతులు మూస పద్ధతిలో సాగు చేయడం జరిగింది. ఈ సంవత్సరం యాసంగి మూస పద్ధతిలో సుమారు నాలుగు వేల ఎకరాలు సాగు చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలో గోవర్ధనగిరి, గోపాల్దిన్నె, రంగవరం, తూముకుంట పలు గ్రామాల్లో రైతులు సుమారు 50 ఎకరాలలో వెదజల్లే పద్ధతిలో వరి పంట సాగు చేస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా వరి సాగు చేసే సమయంలో రైతులకు దుక్కి దున్నడం మొదలు, నారుమడులు సేద్యం చేయడం. నారు పోసుకోవడం కూలీలతో నాట్లు వేయించడం జరుగుతుంది. నాటు సమయంలో కూలీల కొరత ఏర్పడడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి ఎకరం పొలం నాటు వేసేందుకు 8 నుంచి 10 మంది మహిళా కూలీలకు ఎకరాకు ఖరీఫ్ సీజన్లో 6 నుంచి 7000 వరకు ఖర్చు అవుతుంద ని రైతులు పేర్కొంటున్నారు యాసంగి సీజన్లో ఐదు నుంచి 6000 ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. నారు పోస్తే ఇద్దరు మగ కూలీల అదనమవుతుంది. నారు పోస్తే ఎకరాకు 25 కిలోలు వరి విత్తనాలు అవసరం క కాగా వెదజల్లే పద్ధతిలో 12 కేజీల వరకు మాత్రమే విత్తనాలు సరిపోతాయి. దీంతో అటు కూలీల ఖర్చుల ఇటు విత్తనాల ఖర్చులు తగ్గుతాయని అని రైతులు అంటున్నారు. వెదజల్లే పద్ధతిలో కేవలం నలుగురితో రెండు ఎకరాల్లో ఇద్దరితో విత్తనాలు వేద చల్లడం పూర్తవుతుందని రైతులు పేర్కొంటున్నారు. సాధారణ పద్ధతిలో కంటే వెళ్లే ఈ విధానంలో ఎకరాకు 5 క్వింటాళ్ల వరకు అధికం వస్తుందని తెలిపారు. సాధారణ పద్ధతిలో ఎకరం పొలంలో 20 నుంచి 24 కింటల దిగుబడి వస్తే వెదజల్లే పద్ధతిలో 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. దీంతో గ్రామాలలో రైతులు ఈ విధానంలో సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.గ్రామాల్లో మరింత అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తే ఇంకా సాగు పెరగవచ్చు తెలిపారు. ఈ పద్ధతి పై సాగుచేసిన రైతులు పేర్కొంటున్నారు.



కూలీల ఖర్చులు పెరుగుతున్నాయి



వరి నాటు వేయడానికి కూలీల ఖర్చులు పెరుగుతున్నాయి. నారు పోసిన తర్వాత సమయానికి కూలీలు దొరక నారు ముది రిపోవడం జరుగుతుంది. ఈసారి వెదజల్లే పద్ధతిలో సాగు చేసుకోవడం జరిగింది.

సుజాత కౌలు, రైతు గోపాల్దిన్నె గ్రామం

వెదజల్లే పద్ధతి ఈసారి సాగు చేశా



గ్రామంలో గత సంవత్సరం కొంతమంది రైతులు వేద జల్లె పద్ధతిలో సాగు చేసి సాధారణ పద్ధతిలో కంటే అధిక దిగుబడిలో వచ్చాయని తాను కూడా ఈ సంవత్సరం వేద చల్లడం జరిగిందని పేర్కొన్నారు. ఐదు ఎకరాలు బాగు చేయడం జరిగింది. నలుగురు మగ మనుషులతో వెదజల్లు కోవడం జరిగింది. మహిళ కూలీల ఖర్చులు తగ్గాయి.

ముంత రజిని బాబు, రైతు గోవర్ధనగిరి గ్రామం

అవగాహన కల్పిస్తున్నాం



మండలంలోని గ్రామాలలో క్లస్టర్ల వారిగా సమావేశం లు ఏర్పాటు చేసి వడ్లు వెదజల్లే విధానంపై అవగాహన కల్పిస్తున్నాం. కొంతమంది రైతులు ఈ విధానంపై సాగు చేసుకోవడానికి ముందుకు రైతులు వస్తున్నారు. ఈ విధానంపై పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి లు వస్తాయి.

దాకేశ్వర్ గౌడ్ ,మండల వ్యవసాయ అధికారి



కందూరు విందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తిరుమణి రవీందర్ గౌడ్ ఆదివారం తన వ్యవసాయ పొలంలో ఏర్పాటుచేసిన కందూర్ విందులో నిస్వార్థ నాయ ఒకుడు, అందరివాడు, ఆపద్బాంధవుడు జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డితో పాటు ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముగోని వెంకటయ్య గౌడ్, ఉమ్మడి మిడ్జిల్ సింగల్ విండోమాజీ చైర్మన్ తలసాని శ్యాంసుందర్ రెడ్డి, రాచాలపల్లి సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఊరుకొండ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం అసెంబ్లీ కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్, దార బంగారయ్య, బ్లాక్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్, సేవాదళ్ మండల అధ్యక్షులు గణేష్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ నాయక్, రాజుగౌడ్ తదితరులు పాల్గొని రవీందర్ గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



రామా.. ఇదేమి చోద్యం

- ఇన్నాళ్లు ప్రాణం లేకున్నారా..?
- అందరివాడు కాకుండా కొందరివాడు చేశారా?
- రాజకీయ ప్రాణ ప్రతిష్ట- పీఠాధిపతులు
- సైన్స్ కే అప్రతిష్ట- సామాజికవేత్తలు
- మనువాద రాజ్యం మళ్లీనా?
- అంబేద్కరిస్టులు
- మాకేం తెలవదు
- సామాన్య ప్రజానీకం
- మేం పాల్గొనం- ప్రతిపక్షాలు

' అక్కడెక్కడో దేవాలయాన్ని ప్రారంభించుకుంటుంటే.. ఇక్కడ గ్రామాల్లోని దేవాలయాల్లో కొందరు మైకుల ప్రచారాల ద్వారా హడావుడి చేసేస్తున్నారు. స్థానిక దేవాలయాల వద్దకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని, భజనలు చేయాలని, సంబరాలు జరుపుకుందామని, పవిత్రత పాటించాలని, మాంసం మత్తు ముట్ట రాదంటూ.. ఒక్కో గ్రామంలో ఒక్కో రకంగా దేవాలయ మైకుల ద్వారానే ప్రచారాలు ఊదరగొడుతున్నారు. గ్రామాల ప్రజలందరి అభిప్రాయాలను లెక్క చేయకుండా కొందరు దేవాలయ కమిటీ వారు గ్రామస్తులపై తమ పెత్తనాన్ని చెలాయిస్తున్నారు అనిపిస్తుంది. దేవాలయ కమిటీ వారము అంటూ ఇతర కులాల వారిని అధిగమిస్తూ వారిపై అజమాయసి చేయాలని చూస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈనెల 22న రామ మందిరం ప్రారంభం పై ప్రజల అభిప్రాయ' కథనం నవతెలంగాణలో..



నవతెలంగాణ -బల్మూరు

రామయ్య.. ఇదేమి చోద్యం? మీరు చూస్తున్నారా అంటూ ఆశ్చర్యపోతున్నారు.. ఆయా గ్రామాల ప్రజలు. ఎన్నో వేల ఏండ్ల క్రితం పుట్టావంట కానీ ఇప్పుడేంది.. కొత్తగా.. నీకు ప్రాణం పోస్తారంట. మనుషులు ప్రాణం పోస్తే రాతి విగ్రహం లోకి వస్తావా..? దేవునికి ప్రాణం పోయడ మేందీ... దేవుడే స్వయంగా రాగలిగే శక్తి మహిమలు ఉండాలిగా.. ఇన్నేండ్లు ప్రాణం లేని రాముని నేనా మేము కొలిచింది. ఇప్పుడు ప్రాణం పోస్తే మా కష్టాలు పోతాయా? ఇన్నేళ్లు విగ్రహంలో ప్రాణం లేకపోవడం వల్లనే ఈ హెచ్చుతగ్గులు.. కుల మతాలు పెచ్చరిల్లాయేమో..? ఇకనుండి ప్రాణం పోస్తే అవన్నీ తొలగుతాయా స్వామి..! ఇంకా ఎక్కువ కాకుంటే మేలు అంటూ పలువురు లోలోపల చర్చించుకుంటున్నారు. పూర్వకాలంలో రాముడు అందరివాడుగా వెలుగొందే వాడని ఈమధ్య కాలంలో కొందరివాడుగా మారిపోయాడని అందుకు కారణం రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనమే అంటూ వాపోతున్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి పార్టీలు సంస్థలు రాముడి పేరుమీద మత రాజకీయాలు చేస్తూ ప్రజలకు దూరం చేస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం పూర్తిగా రాజకీయపరమైనదని పీఠాధిపతులు కొందరు నిరసన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ తతంగంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ అక్షింతలని జ్యోతులని రకరకాలుగా గ్రామాలలో ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో సనాతన ధర్మమంటూ పురాతన కాలాలను మళ్లీ ముందుకు తీసుకురావడం సైన్స్ కే అప్రతిష్ట అంటూ పలువురు సైంటిస్టులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలంలో కూడా ఇలాంటి పూజలు ప్రాణ ప్రతిష్టలు ఏమిటని పలువురు ప్రశ్ని స్తున్నారు. మనువాద రాజ్యం మతం పేరుతో మళ్లీ దేశంలో కొనసాగించేందుకు కుట్రలు జరుగు తున్నాయని మనువాద పరిపాలన మళ్లీ కొనసాగాల అంటూ అంబేద్కర్ రిస్టులు ఆశ్చర్యపోతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పరిపాలన కొనసా గుతున్న తరుణంలో లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అలా ంటి విలువలను కాపాడడం లేదని అంబేద్క రిస్టులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయోధ్యలో రామ మందిర ప్రారంభో త్సవం ప్రాణ ప్రతిష్ట విషయమై మాకేమి తెలవదంటూ గ్రామీణ సామాన్య ప్రజానీకం అభిప్రాయం పడుతున్నారు. తమ పనులు తనకే సరిపోయాయంటూ వ్యవసాయ కూలీలు ఇతర వర్గాల వారు ఈ విషయమై ఎలాంటి ఉత్సాహంగాని అవగాహనగానీ కనిపించడం లేదని పలువురు అంటున్నారు. ప్రతిపక్ష పార్టీల వారు సైతం ఇది పూర్తిగా రాజకీయ ఉద్దేశంతో కూడుకున్న రామ మందిర ప్రారంభోత్సవం అని.. ఇందులో తాము పాల్గొనబోమని ప్రతిపక్షాల వారు చెబుతు న్నారు. మరోసారి ఎన్నికల్లో గెలుపొంది మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండాలని ప్రయత్నిస్తుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని వారు అంటున్నారు. ప్రజల మనోభావాలపై మత రాజకీయాలను రుద్దడం సరైనది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా గ్రామాలలో రామ మందిరం ప్రాణ ప్రతిష్ట అంటూ ప్రచారాలు చేయడం జోరుగా సాగుతున్నది.

జ్ఞాన మార్గంతో సమాజ అభివృద్ధి

- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్

నవతెలంగాణ-ఆమనగల్

జ్ఞాన మార్గంతో సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ అన్నారు. జ్ఞాన ప్రచార సభ ఆధ్వర్యంలో ఆదివారం ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహంతో పాటు నవచైతన్య కాలనీలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ హాజరై మాట్లాడారు. సమాజంలో ఎందరో మహనీయులు జ్ఞానం ద్వారానే సమాజ అభివృద్ధిలో సమూల మార్పులు తీసుకువచ్చారని అన్నారు. సామాజిక సాంస్కృతిక ఆర్థిక రంగాలలో ఉన్నతంగా రాణించాలనే లక్ష్యంతో అంటరానితనం వెంటాడిన విద్య అనే ఆయుధంతో అత్యున్నతమైనటువంటి యూనివర్సిటీలలో చదువుకొని ప్రపంచమే గర్వపడేలా నేడు భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రూపొందించి ఒక మార్గ నిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పూలే, కాన్షీరామ్ ఇంకా ఎందరో మహానుభావులు జ్ఞానం అనే ఆయుధంతో సమాజంలో చైతన్యాన్ని రగిలించి నేటికీ జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన గుర్తుచేశారు. వారు చూపిన దారిలోనే ప్రతి ఒక్కరు ప్రయాణించి విద్యా వైద్యం ఆర్థిక రంగాలలో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలంటే అది జ్ఞానంతోనే సాధ్యమౌతుందని అందుకోసం అందరూ జ్ఞాన ప్రచార సభ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోలి నరసింహ, నాయకులు జంతుక శంకర్, డాక్టర్ భాస్కర్, వగ్గు వినయ్, దేవేందర్, మహేష్, జగదీష్, సురేష్, కుమార్, ఈరమ్మ ఎల్లమ్మ, మంజుల, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బర్రెలను మేపడానికి వెళ్లి

వాగులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

బర్రెలు వేపడానికి వెళ్లిన వ్యక్తి వాగులో పడి మృతి చెందిన ఘటన ఆదివారం జన్వాడ గ్రామంలో జరిగింది. మోకిలా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలంలోని జన్వాడ గ్రామానికి చెందిన చాకలి కృష్ణ (45) ప్రతిరోజు బర్రెలు మేపడానికి పొలానికి వెళుతుండేవాడు. ఆదివారం ఉదయం బర్రెలు మేపడానికి పొలానికి వెళ్ళాడు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు తన చిన్న కొడుకు టిఫిన్ తీసుకుని తండ్రికి ఇవ్వడానికి వెళ్లాడు. కానీ అక్కడ బర్రెలు ఉన్నాయి కానీ వాళ్ళ తండ్రి లేకపోవడంతో కంగారు కంగారుగా తన అన్న ప్రశాంత్ కు బాబాయికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే వారు అక్కడికి చేరుకొని చుట్టుపక్కల బావుల వద్ద వెతికారు. ఎక్కడ కనిపించకపోవడంతో వాగు వద్దకు వెళ్లి చూడగా కొంత అనుమానం వచ్చి నీటి లోపలికి వెళ్లారు. జేసీబీ తీసిన గుంతల్లో మృతదేహంగా కృష్ణ కనిపించాడు. బర్రెలు నీళ్లు తాగడానికి లోపలికి వెళ్లగా, బర్రెలను బయటకు వెళ్లగొట్టడానికి లోపలికి వెళ్లడంతో జేసీబీ తీసిన గుంతలో పడి ఈతరాక అందులో పడి మృతిచెందాడు. మృతుడి కుమారుడు ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కొత్తకుర్మ సత్యయ్యకు సన్మానం

నవతెలంగాణ-యాచారం

డీసీసీబీ జిల్లా అధ్యక్షుడు కొత్తకుర్మ సత్యయ్యను కలిసి నందివనపర్తి సర్పంచ్ కంబాళ్లపల్లి ఉదయశ్రీ ఆదివారం సన్మానించారు. ఆయన డీసీసీబీ జిల్లా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ రంగంలో రైతు సంక్షేమానికి డీసీసీబీ కృషి చేయాలని ఆమె కోరారు. ఆయన ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో కంబాళ్లపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.